వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 27 అక్టోబర్ 2023 16 పేజీలు

పథకాల లబ్దిదారులంతా

# బిఆర్ఎస్‌కు అండగా ఉండాలి

**మంత్రి సత్యవతి రాథోడ్**

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

పథకాల లబ్ది దారులంతా బిఅర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని సియం కెసిఅర్‌ను మరోసారి అశ్వీరదించి, శంకర్ నాయక్‌ను మానుకోట నుండి మూడోసారి గెలిపించాలని గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. నేడు మానుకోటలో సియం కెసిఅర్ ప్రజా అశ్వీరాద సభ సందర్భంగా....



2లో..

## నేడు ఓరుగల్లుకు సీఎం కేసీఆర్ రాక




2 లో..

వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్న గులాబి అధినేత

## ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ శశాంక**

*మరిపెడ, అక్టోబర్26, ప్రభాతవార్త*

త్వరలో జరుగబోయే ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని..



2 లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బందికి.... అవగాహన సదస్సు



16లో..

- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



# ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి :

మహబూ బాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురు వారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్, రిటర్నింగ్ కార్యాల యాన్ని తనిఖీ చేశారు. ముందుగా ఎన్నికల విధులలో పాల్గొనే ఉన్నతాధికారుల ఏర్పాట్లకు మరిపెడ కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహాన్ని తనిఖీ చేసి పనులను పర్యవేక్షించి పనులను వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి నామినేషన్ల స్వీకరణకు అవసరమైన




అన్ని ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు. సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, వ్యయ పరిశీలన సిబ్బంది, స్టాటిక్ లేయన్స్ సిబ్బంది, ఫీల్డ్ సర్వేలేయన్స్ బృందాల పనితీరును, రికార్డుల స్టోరేజీ విష యాలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని నిర్లక్ష్యంగా వ్యవహ రించకుండా వివరాలను రిజిస్టర్‌లలో నమోదు చేయాలన్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి ఎన్నికలకు సిద్ధం చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు, పశు సంవర్ధక శాఖ అధికారి సుధాకర్, ఆర్‌అండ్‌బి ఈఈ తానేశ్వర్, తహశీల్దారు సైదులు, మున్సిపల్ కమీషనర్ రాజు, విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పథకాల లబ్ధిదారులంతా బిఆర్ఎస్‌కు అండగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి :

సందర్భంగా బహిరంగ సభ ప్రాంగణం, హెలిపాడ్ ఏర్పాట్లను గురువారం పరిశీ లించిన అనంతరం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సాగు, తాగు సంక్షేమ రంగాలను సమానంగా అబివృద్ధి చేసిన ఘనత సియం కెసిఆర్‌దే నని అన్నారు. తమ పార్టీ అభ్యర్ధులను ప్రకటించి ప్రజాక్షేత్రంలో ముందు ఉన్నాం.కాని కాంగ్రెస్ బిజెపి పార్టీలు మాత్రం సీట్లకోసం కొట్లాడుకుంటున్నాయి. ప్రతిపక్షాలు సీట్లుపంచుకునే లోగా మేము స్వీట్లు పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.రేవంత్ రైతులకు 3 గంటల కరెంట్ కావాలన్నకాంగ్రెస్ కావాలా 24గంటల కరెంట్ ఇస్తున్న బిఆర్ఎస్ కావాలో ప్రజలుతేల్చుకోవాలన్నారు.ప్రజాసంక్షేమ పథకాలను అడ్డుకునే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఒకప్పుడు 200రూపాయలపింఛెన్ ఉంటే,దాన్ని 2000వేలు చేశారు ఇప్పుడు 5000వేల పింఛన్ చెయ్యబోతున్నారు. మహిళలకు 3వేల రూపాయలు ఇవ్వబోతున్నామని రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం,రైతు బీమాద్వారా 5లక్షలు ఇస్తున్నాం, రాబోయే రోజుల్లో కెసిఆర్ బీమా ద్వారా లక్ష కుటుంబాలకు బీమా చెయ్యబోతున్నాం. 300 వందలు ఉన్న గ్యాస్ ధరను నేటి ప్రభుత్వాలు 1200వందలకు పెంచాయని సియం కెసిఆర్ 400వందలకే గ్యాస్ ఇవ్వబోతున్నాడని తెలిపారు.రైతు బందును అడ్డుకునే విధంగా కుట్రలు చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్దిచెప్పాలని రైతులను కోరారు.అరు గ్యారంటీ లతో తెలంగాణ ప్రజలను మోసం చెయ్యాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారని అరో పించారు.బిఆర్ఎస్ ఇప్పటికి అమలు చేస్తున్న పథకాలకు పేర్లుమార్చి కాంగ్రెస్ డిక్లరేషన్ పేరుతో ప్రకటించిందని అన్నారు. ఈనెల 27న ( శుక్రవారం) మద్యాహ్నం రెండు గంటలకు మానుకోటలో జరిగే బిఆర్ఎస్ ప్రజా అశీర్వాద సభకు 70వేల మంది హాజరు కానున్నారని అందుకు సంబందించి మండలాల వారిగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పదేళ్లముందు మానుకోట ఇప్పటి మానుకోటను ఎంత వ్యత్యా సం ఉందో ప్రజలముందు కనప



డుతుందని ,మూనుకోట గడ్డపై గులాబిజెండా ఎగురవె య్యడం ఖాయ మన్నారు. ఈ విలేకరుల సమా వేశంలో యంపి మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్,బిఆర్ఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి,బీరవెల్లిభరత్‌కు మార్ ,మహబూ బ్‌పాష, మర్రిరంగారావు, పరకాల శ్రీనివాసరెడ్డి, కెఎస్ఎన్ రెడ్డి , ముత్యం వెంకన్న, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నామినేషన్ ఫీజు అందజేసిన రేగుంట బిఆర్ఎస్ నాయకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్న ప్రముఖ వైద్యుడు, కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ నామినేషన్‌కు అయ్యే ఖర్చు రూ.21వేలను మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామ బిఆర్ఎస్ నాయకులు మెట్‌పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు అందజేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు డిస్కౌంట్ డాక్టర్‌గా వైద్య సేవలు అందిస్తూ యువత స్వయం కృషితో ఎదిగేందుకు తగిన శిక్షణను ఉచితంగా అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంజయ్ ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆకాంక్షిస్తూ సంజయ్‌కు మద్దతుగా ముందుకు కొనసాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, జాగృతి జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్, సర్పంచ్ కుదేళ్ళ నర్సయ్య, ఉపసర్పంచ్ మాల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామగౌడ్, నిమ్మల భూమరెడ్డి, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు సరిత, జితేందర్‌రెడ్డి, సాయిరాంచారి, విఎస్ఎస్ చైర్మెన్ రాజన్న, నరేష్, శ్రీనివాస్, రమేష్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలో
# యువకుల వీరంగం

-భార్యభర్తలకు గాయాలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో బతుకమ్మ కోలాటంలో బతుకమ్మ ఆడుతున్న గంగజాల అనే వివాహితపై అదే గ్రామానికి చెందిన తోకల శివ, అరవింద్, లక్ష్మణ్ అనే యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ బీరు బాటిల్ నుండి బీరు చల్లగా...కోపద్రిక్తులైన మహిళలు అతడిని అడ్డుకున్నారు. దీంతో ఆ యువకులు బాధితురాలు గంగజాలపై దాడి చేయగా అడ్డువచ్చిన భర్త మహేష్‌పై కూడ దాడి చేశారు. ఇట్టి దాడిలో మహేష్‌కు తీవ్ర గాయాలవ్వగా చికిత్స నిమిత్తం మెట్‌పల్లికి తరలించారు. ఇట్టి ఘటనపై బాధితురాలు గంగజాల పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులని ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదని గురువారం ఫిర్యాదు లేదని పోలీసులు చెప్పినట్లు బాధితురాలు విలేకరులతో తెలిపింది. ఉన్నతాధికారులతో కలిసి ఫిర్యాదు చేస్తామని విలేకరులతో తన గోడును వెళ్ళబోసుకుంది. కాగా ఈ విషయమై ఎస్సై ఉమాసాగర్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా బతుకమ్మ కోలాటంలో బాధిత మహిళపై బీరు చల్లి అసభ్యంగా ప్రవర్తించి ఆమె భర్తపై దాడి చేసిన మాట వాస్తవమేనని దీనికి కారకులైన తోకల శివ, అరవింద్, పిసరి లక్ష్మణ్‌పై బాధితుడు అనన ఆరెపల్లి రాజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### ఘనంగా డివిజన్‌లో బతుకమ్మ నిమజ్జన వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో బతుకమ్మ నిమజ్జన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కాగా పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజనదేవి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ మహిళలలతో కలిసి బతుకమ్మను పేర్చి బతుకమ్మను ఆడారు.

## నేడు ఓరుగల్లుకు సీఎం కేసీఆర్ రాక

మొదటి పేజీ తరువాయి :



ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ నేడు ఓరుగల్లు పర్యటనకు రానున్నారు. హన్మకొండ మండలం బట్టుపల్లి గ్రామ శివారు ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు. సీఎం కేసీఆర్ రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ లక్ష మందికి పైగా ప్రజలు సభకు హాజరు కానున్నారని వర్ధన్నపేటలో గెలుపు తనదే అని గతంలో వచ్చిన మెజారిటీకి తగ్గకుండా గెలిచి సీఎం కేసీఆర్‌కు గిఫ్టుగా అందిస్తానని ఆరూరి తెలిపారు. సీఎం కేసీఆర్ సభకు నియోజకవర్గం నుండి భారీగా తరలించడానికి బిఆర్ఎస్ నేతలు ముమ్మర ఏర్పాట్లు చేశారు.

## భారీ చేరికలతో కాంగ్రెస్‌లో ఉత్సహం...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన జాగృతి నాయకులు పోలు రాము,పోలు రమేష్ తో పాటుగా వివిద పార్టీలకు చెందిన 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు, మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ జాగృతి నాయకులు పోలు రాము,పోలు రమేష్‌తో పాటుగా 100 మంది యువకులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ అబద్దపు మాటాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి తనను మానకొండూర్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,ఆశిక్ పాషా,సమద్,ఎస్ ఎల్ గౌడ్,మాజీ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాతారంలో ముఖ్యమంత్రి అల్ప ఆహార పథకం ప్రారంభం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని సాతారం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పహార పథకాను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనుగందుల శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇట్టి పథకంద్వారా పేద పిల్లలకు పోషక విలువలు అందడంతో పాటు చదువులో చురుకుగా తయారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింగరావు, అంకం దామోదర్‌రావు, రాజ్యలక్ష్మి, శ్రీహరి, నరహరి, మధు, సంతోష్, రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణ హోత్సవం గురువారం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణలతో అలివేలు మంగతో శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణము అంగరంగ వైభవంగా జరిపించారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు, కట్నకానుకలు సమర్పించారు.

# నూతన మండల కమిటీ సభ్యుల నియామకం

**చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

కాంగ్రెస్ మండల నూతన కమిటీ సభ్యులను గురువారం నూతనంగా నియమించారు. ఇట్టి నియామక పత్రాలను నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవా ఒడ్డి వారికి అందించారు. మండల కాంగ్రెస్ ఉపాధ్య క్షులుగా భూక్య మోహన్‌నాయక్ (మాణ ిక్యంతండా), ప్రధాన కార్యదిర్శగా (మాణిక్య తండా)కి చెందిన భూక్య నర్సు నాయక్, కార ్యదర్శిగా బానోతు రమేష్‌నాయక్ (16 చింత లతండా)లను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఒక ప్రకటణలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకకు సహకరించిన మాజీ శాసన సభ్యులు ఏఐసిసి సబ్యులు దొంతి మాధవరెడ్డి మండల అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్‌లకు మండల కమిటీకి గ్రామ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



**కాంగ్రెస్‌లో పలువురు చేరిక..**

మండలంలోని చెరువుకొమ్ముతండా నుండి బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో బీఆర్ఎస్ వార్డు మెంబర్ భూక్య అరుణ, రవినాయక్, గ్రామ పార్టీ బిజెపి అధ్యక్షుడు రవినాయక్, రవినాయక్, స్వామినాయక్, గోపి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంబంపాటి పుల్లారావును అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా యువమోర్చ తీర్మాణం




**నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

బిజెపి సీనియర్ నాయకులు విద్యావేత్తల కంబంపాటి పుల్లారావు(ప్రతాప్)ను అసెంబ్లీ టికెట్ కేటాయించాలని నర్సంపేట నియోజకవర్గ యువమోర్చ ఏకగ్రీవం తీర్మాణం చేశారు. ఈ సమావేశం యువమోర్చా నర్సంపేట నియోజ కవర్గం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమావైశమై అసెంబ్లీ కన్వీనర్ జూలూరి మనీష్‌గౌడ్, అధ్యక్షతన స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. నర్సంపేట నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా డా.కంబం పాటి పుల్లారావు(ప్రతాప్) బిజెపి సీనియర్ నాయకులు విద్యావేత్త పూర్తిస్థాయి కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను అనునిత్యం పాటుపడుతున్న నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెవైఎం అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ బిజెవైఎం అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా యువమోర్చ కార్య దర్శి పోతురాజు రాజు, నల్లబెల్లి బిజెబైఎం అధ్యక్షులు సాయి, నర్సంపేట యువ ప్రధాన కార్యదర్శులు ఠాకూర్ విజయ్‌సింగ్, సామల ప్రవీణ్, అధ్యక్షులు కోమండ్ల సప్తగిరి, కిట్టు, రాజేష్, గణేష్,హైమంత్, శివమణి, కార్తిక్, రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నల్లబెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన శనిగరం మొగిళి అనే వ్యక్తి గురువారం మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, పరామర్శించడంతో పాటు మృతదేహం వద్ద శ్రద్దాంజలి ఘటించి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేసి దహన సంస్కారాల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ చీకటి ప్రకాష్, మాజీ సర్పంచ్ గోనె రాంబాబు, బిఆర్ఎస్ నాయకులు తోటకూరి దేవేందర్, ఎంపిటిసి రవీందర్‌రావు, గుండెబోయిన చేరాలు, ఉప్పుల మధు తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియాల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



**సిరికొండ, ప్రభాతవార్త:**

మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన రాథోడ్ శంకర్ గురువారం తెల్లవారుజామున 4 గంటలకు గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అంతిమ యాత్రలో పాల్గొని మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు అశోక్, ప్రకాష్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# గోఆధారిత వ్యవసాయంపై అవగాహన



**నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

గో ఆధారిత వ్యవసాయ అవగాహన సదస్సులో నిర్వహించగా మర్షిగోపాల ట్రాస్ట్ కార్యదర్శి దుగ్యాల కిషన్‌రావు, ట్రస్ట్ మెంబర్ తెరాల యుగేందర్ రైతులకు దేశవలి ఆవు, ఒంగోలు, గిర్, సాయివల్ ప్రముఖ్యతను గోపాలమ్రితలకు అవగాహన సదస్సును గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గో సంతతి పాడిపంట బాగుంటుందని పశువుల యొక్క ఎరువులను పంటలకు వాడితే భూసార కాలుష్య, నీటి కాలుష్య, గాలికాలుష్యం తగ్గించడానికి మంచి అవకాశాలు ఉన్నాయని దేశవలి ఆవుల గుర్చి వాటి యొక్క ప్రాధాన్యత గురించి రైతులకు తెలియజేసే బాధ్యత గల ప్రతి గోపాలమిత్ర రైతులకు తెలియజేసే బాధ్యతగల ప్రతి గోపాలమిత్రులు రైతులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్లు ఎండి. జహంగీర్, గోపాలమిత్ర జిల్లా అధ్యక్షులు కుంట రమేష్, గోపాలమిత్రులు పెండ్యాల సురేందర్, అనిల్, కుమారస్వామి, ప్రసాద్, ఇస్మాయిల్, సుధీర్, అక్బర్, వీ.లక్ష్మినారాయణ, వివిధ మండలాల నుండి వచ్చిన గోపాలమిత్రుల, నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం, దుగ్గొండి, నల్లబెల్లి, కొత్తగూడెం, గీసుగొండ, నుండి వచ్చిన గోపాలమిత్రలకు అవగాహన కల్పించారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే దళితులకు చేయూత



**చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

గత ప్రభుత్వాలు కంటే బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే దళితు లకు తగిన ప్రాధాన్యత లభించి ందని టీడీఎఫ్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో తెలంగాణ దళిత ఫెరడేషన్ పోస్టర్లను, రైతు సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు, రాయిడి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కందికృష్ణారెడ్డి, జడ్పిటిసి పత్తినాయక్, వారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దళిత సమాజానికి సముచిత స్థానాన్ని రాజకీయ ప్రతినిధ్యం కల్పిస్తున్న కేసిఆర్ నాయకత్వాన్ని దళిత సమాజం బలపరుస్తుందని చెప్పి ఆయన పిలుపునిచ్చారు. నర్సంపేట నియోజకవర్గంలో పెద్దన్న గెలుపు కోసం తెలంగాణ దళిత ఫెడరేషన్ బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా పనిచేస్తూ దళిత సమాజానికి ఐక్యం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత ఫెడరేషన్ మండల ఇంచార్జి మేకల సదానందం, సుంకరి సాంబయ్య, సయ్యద్, బషీర్, కొయ్యల భాస్కర్, చెరుపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రజా మేనిఫేస్టోను ఆదరించాలి

**-పుట్ట మధు గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలి -పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్, సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ -ములుగుపల్లిలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం**



**మహాముత్తారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ ప్రజా మేనిఫేస్టోని ప్రజలంతా ఆదరించి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అభ్యర్థిత్వాన్ని స్వీకరించా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం ములుగుపల్లి గ్రామంలో ఇంటింటా ప్రజా మేనిఫేస్టోను వివరిస్తూ, రాబోయే కాలంలో నియోజకవర్గంలో బడుగు బలహీన వార్గల ఆశాజ్యోతి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ఉపసర్పంచ్ దయ్యాల మీనా-బాపు, సీనియర్ నాయకులు అన్న రమేష్, బొంపెల్లి వెంగళరావు, లింగన్నపేట మల్లేష్, కొండేంగల రాజమల్లు, కంపె సంపత్, పెండ్యాల సత్యనారాయణ, డైరెక్టర్ కంపే రాజయ్య, వార్డు సభ్యులు గర్రెపల్లి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు వేముల బాలకృష్ణ, యూత్ అధ్యక్షుడు బూతం మధూకర్, రైతుబంధు అధ్యక్షుడు పేరాల జగపతి రావు, గ్రామ మహిళా అధ్యక్షురాలు కొర్రెళ్ల స్వప్న, కార్యదర్శి కొర్రెళ్ల దుర్గమ్మ, కోర్రెళ్ల శ్రీనివాస్, చిర్ర సురేష్, పురుషోత్తం సమ్మయ్య, పెండ్యాల బాలకృష్ణ, ఆకుదారి రాజమల్లు, బుత్యాల మొగిలి, అన్న కొమురయ్య, యాకూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 28పు సిద్దేశ్వరాలయంలో సత్యనారాయణస్వామి వ్రతం

**చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామంలో ప్రధాన రహదారి చెంతనే ఉన్నటువంటి సిద్దేశ్వర స్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందు ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 28న శ్రీరామా సత్యనారాయణస్వామి వ్రతము, గణపతి పూజ, కళాశారాధణ, స్వామివారి వ్రతము ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఆలయంలో గురువారం టిడిపి ప్రచారక్ దాస్యం రంగనాథస్వామి ఆలయ అర్చకులు బిక్షపతి, గణేష్‌శాస్త్రీ, సాయిశాస్త్రీ, వివరాలు వెల్లడించారు. అనంతరం పలు కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఇందుకు భక్తులు దంపతులు నాయకులు మహిళలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని తిరుపతి దేవస్థానం వారి రక్షా కంకణాలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి అందిస్తామని ఇట్టి ఆధ్యాత్మిక కార్యక్రమం జయప్రదం చేయాలని వారు పేర్కొన్నారు.

# వానాకాలం సీజన్ వరిధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సహకరించాలి

**- అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్**

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

వానాకాలం సీజన్ 2023-24కు వరిధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ ఆదేశించారు. గురువారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలంకు సంబంధించిన ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులు, మిల్లర్లు లారీ కాంట్రాక్టర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా సెంటర్లకు గన్నీ బ్యాగుల సరఫరా ప్రాధాన్యత క్రమంలో పంపిస్తున్నామని తెలిపారు. ధాన్యం కుప్పలు ఉన్న దగ్గర మాయిచ్చరైజ్ వచ్చే వరకు ఆరపెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ప్యాడీ క్లీనర్స్ ద్వారా తూర్పారబట్టాలని తెలిపారు. మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని పంపకముందే శుద్ధిచేసి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు వ్యవసాయశాఖ ఏఈవోలు క్షేత్రస్థాయిలో సహకరించి సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. గన్నీ బ్యాగుల కొరకు పౌరసరఫరాల సంస్థ మేనేజర్‌ను మాయిచ్చరైజ్ వేయింగు మిషన్‌లు, టార్పాలిన్ల కోసం మార్కెటింగ్ ఏడిని సంప్రదించాలని ఆయన తెలిపారు. మిల్లర్లు ధాన్యం ఇప్పటికే వస్తున్నందున అవసరమైన గోదాములను సిద్దం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా లారీలు వచ్చినవి వచ్చిన వెంటనే హమాలీల ద్వారా దింపుకోవాలని కోరారు. గంటల తరబడి లారీలు వేచివుండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సరఫరా చేస్తున్న లారీ కాంట్రాక్టర్లు విధిగా ధాన్యాన్ని లారీలో లోడ్ చేశాక టార్పాలిన్లను కప్పాలని



సూచించారు. నిర్దేశిత సమయంలో డెలివరీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ అలీ, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకళ, వ్యవసాయశాఖ జెడి అంజి ప్రసాద్, డిసిఓ శ్రీనివాస్, డిఆర్డివో విజయలక్ష్మి, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులు నిర్మల్, మహేష్, లారీ కాంట్రాక్టర్స్ రహీమ్, మధు, మౌనిష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు స్థానం లేదని రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎలాల ముత్యంరెడ్డి, బీజేపీ మండల కార్యవర్గ సభ్యులు కొప్పెల ముత్యంరెడ్డి, బీజేపీని వీడి గులాబీ గూటికి చేరారు. శాస్త్రినగర్ లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వారికి గులాభి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొ



న్నారు. ప్రజా సంక్షేమ పథకాలతో తిరుగులేని విధంగా పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు మరొక్కసారి ఆశీర్వదించాలన్నారు.

# గడపగడపకు ప్రచారం

**సిరికొండ, ప్రభాతవార్త:**

మండలంలోని నారాయణపూర్ నేరడిగొండ, నేరడిగొండ(జి), రాజులగూడ గ్రామాలోలన గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రచారం చేస్తున్నారు. ఈసందర్భంగా పెంటన్న మాటల్లాడుతూ సంక్షేమ



అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచన పెంటన్న, ఏక్బాల్ ఉప ఉపసర్పంచ్ తొకల చందు లతీఫ్, గంగన్న, మల్లారెడ్డి, రాజన్న, ప్రభు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్‌లో భారీగా పలువురి చేరిక

**-స్వాగతించిన ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**



**కాటారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్రకు ఆకర్షితులై కాటారం మండలకేంద్రం నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ సమక్షంలో బిఆర్ఎస్ కాటారం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారు జోడు సత్యం, నాయిని సమ్మయ్య, జోడు రాజు, జోడు మధూకర్, నాయిని నాగరాజు, నాయిని సుమన్, దోమల రాజబాబు, కుసుమ సతీష్, పోతుల వెంకటేష్, నాయిని శేఖర్, గాడిచెర్ల రాహూల్, గాడిచెర్ల హరీష్ తదితరులు పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఈకర్యాక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మండల ఉపాధ్యక్షుడు గాలి సదువలి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండగోర్ల వెంకటస్వామి, మండల యూత్ ఉపాధ్యక్షుడు ముక్తి తిరుపతి, పిఏసిఎస్ డైరెక్టర్ మారుపాక రాజేశ్వరి, సీనీయర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్లవాడలో భారీగా కాంగ్రెస్‌లో చేరిక

**నెక్కొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన నెక్కొండ మండల మాజీ ఎంపిపి, ఉపసర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో పాటు 60 కుటుంబాలు గురువారం దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిని దొంతి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. పార్టీలో చేరిన వారిలో నెక్కొండ మాజీ ఎంపిపి, రెడ్లవాడ మాజీ సొసైటి ఛైర్మన్ ఆవుల చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు యువనాయకుడు ఆవుల శ్రీనివాస్, రెడ్లవాడ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గడుదాసు వేణుగోపాల్, గ్రామ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రయ్య, సీనియర్ నాయకులు పోలెపెల్లి నారాయణ, అడ్వకేట్ చాగంటి సూరయ్య, మాజీ ఎంపిటిసి గొలుసు రమేష్, గుండెబోయిన దేవేందర్, ఈదల యాకయ్య, బూక్య లక్పతి, నలబాల శ్రీపాలు, ఉప్పుల మల్లేష్, ఉప్పులస్వామి, ఉప్పుల మురళి, నలబాల సుధీర్, పేరబోయిన ఐలయ్య, మామిండ్ల దామోదర్ తదితరులు ఉన్నారు.

# కారు బోల్తా ఇద్దరికి గాయాలు

**నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

పట్టణంలోని పాఖాల రోడ్డులో కారు పల్టీలు కొట్టి బోల్తా పడటంతో ఇద్దరికి గాయాలైనట్లు స్థానికులు పేర్కొన్నారు. వివరాల ప్రకారం అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, వాహనాలను దాటుతూ పల్టీ కొట్టగా కారులోని డ్రైవర్‌కి, మూడు సంవత్సరాల బాబు ఎగిరి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి.






## బోధనేతర ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :** కేయూలోని నాన్ టీచింగ్ ఉద్యోగుల ఫోర్త్‌క్లాస్ ఉద్యోగులు గతంలో కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావులకు బోధనేతర ఉద్యోగులకు సంబంధించిన కంపాసినేట్ రిక్రూట్‌మెంట్ ఉద్యోగుల ప్రమోషన్, ఇతర సమస్యలపై వినతిపత్రాలు అందచేయడంతో వీసీ, రిజిస్ట్రార్ బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో నాన్ టీచింగ్ ఉద్యోగులు విధులు బహిష్కరణ చేయడంతోపాటు కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావును విదులనుంచి తొలగించాలని, సమస్యల పరిష్కారానికి మధ్యవర్తులుగా చర్చలకు వచ్చిన సహాయక రిజిస్ట్రార్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం బాధ్యులు నాల్గవ తరగతి ఉద్యోగ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌కు ఆచార్య తాళ్లపల్లి మనోహర్



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :** కేరళ రాష్ట్రంలో తిరువనంతపురం పట్టణంలోని సెంట్రల్ యూనివర్శిటీలో ఈనెల 28నుంచి 30వరకు జరిగే 42వ వార్షిక సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సులో కేయూ చరిత్ర విభాగం శాఖాధిపతి, సోషల్ సైన్స్ డీన్ ప్రొ.తాళ్లపల్లి మనోహర్ సోషల్ హిస్టరీ విభాగంలో "ఎ పీప్ ఇన్ టు ది సోషల్ హిస్టరీ యాస్ పోర్ట్రైడ్ ఇన్ తెలుగు ప్రొవెర్బ్స్" అనే అంశంపై కీలకోపన్యాసం చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని తెలుగు ప్రాంతాలకు చెందిన విభిన్న కులాల సంస్కృతి, సాంప్రదాయాలను తెలుసుకునటకు జానపద సాహిత్యంలో సామెతలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఆచార్య తాళ్లపల్లి మనోహర్‌ను కేయూ వీసీ ఆచార్య రమేష్, రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు, కేయూ టీచింగ్ అండ్ నాన్‌టీచింగ్ స్టాఫ్, చరిత్ర విభాగం తోటి అధ్యాపకులు, పరిశోధక విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## సమ్మెను కొనసాగించవద్దు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు ఉన్న దృష్ట్యా కేయూ బోధనేతర ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరసన, సమ్మెను కొనసాగించవద్దని తెలియచేస్తూ కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులుజారీచేశారు. గురువారం విశ్వవిద్యాలయ కార్యాలయాలు, విభాగాలు, అత్యవసర విభాగమైన పరీక్ష విభాగంను బలవంతాన విశ్వవిద్యాలయ బోధనేతర సంఘాల ఆఫీస్ బేరర్లు మూసివేసిన నేపథ్యంలో ఈ ఉత్తర్వులు విడుదల చేస్తున్నట్లు, డిసెంబర్ 5వ తేదీ వరకు ఉద్యోగులు ఎటువంటి నిరసనలు, సమ్మెలు కొనసాగించవద్దని అన్నారు. చట్టవిరుద్ధంగా నిర్వహించు ఈ చర్యలకు ఎన్నికలసంఘం వారి కఠినచర్యల నుంచి మినహాయింపు ఉండదని తెలిపారు. సంబంధిత డ్రాయింగ్ ఆఫీసర్, నియంత్రణ అధికారులు వారి వారి కార్యాలయాలలో ఉద్యోగులకు తెలియచేసి ఆఫీస్‌లు, కార్యాలయాలు, విభాగాలు, కళాశాలలు రోజువారీ విధులకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆ ఉత్తుర్వులో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా గజ్జెల సదయ్య



**రాయపర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని కట్రియాల గ్రామానికి చెందిన గజ్జల సదయ్యను గురువారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వరంగల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతిల చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి అందించిన వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, కిసాన్ సెల్ వర్ధన్నపేట మండల అద్యక్షుడు గుజ్జ రవీందర్‌రెడ్డి, కట్రియాల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్‌గౌడ్, వర్ధన్నపేట మండల పార్టీ ఉపాధ్యక్షుడు తీగల రాజ్ కుమార్‌గౌడ్, వార్డుమెంబర్ మాటూరి మహేందర్‌గౌడ్, కానిండ్ల వెంకన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**ఖానాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త** మండలంలోని కొడ్తిమాటుతండా నుండి మాజీ సర్పంచ్ మంజుల పూల్యానాయక్‌తో బిఆర్‌ఎస్ పార్టీకి 50 కుటుంబాలు రాజీనామా చేసి నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమోంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధయక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మండల ఉపాధ్యక్షులు మారబోయిన రాములు, మనుబోతులగడ్డ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్‌కే కమాలూద్దిన్, మాజీ సర్పంచ్ భూక్య నరసింహనాయక్, మాజీ ఎంపిటిసి బోదాసు రాజయ్య, ముఖ్య నాయకులు శివరాత్రి ఎల్లస్వామి, బోదాసు రాజకొమురయ్య, ఓర్సు సంపత్, ఎస్‌కే యాక్య, వల్లెపు శ్రీను, బొంత శ్రీను, కుంచెం వెంకన్న, మంచి అశోక్, మేకల వరదయ్య పాల్గొన్నారు.

## బొల్లికొండలో పోలీసు కళాజాత



**నెక్కొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త** మండలంలోని బొల్లికొండ గ్రామంలో జాగృతి పోలీసు కళాబృందం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మా పోలీస్ కళాబృందం బాల్య వివాహాలపై సాదారణ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించింది. షీటీమ్, బరోసా, యువత గంజాయి గుట్కా, డ్రగ్స్, వల్ల తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, డైల్ 100, సీసీటీవీ కెమెరాలు, సైబర్ నేరాలు, 1930 సైబర్ ట్రోల్ ఫ్రీ నంబర్ యొక్క ఉపయోగాలు, వృద్ధాప్య తల్లిదండ్రులను బాగా చూసుకోవడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బ్రేక్ ఫాస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**రాయపర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ అందిస్తున్న బ్రేక్ ఫాస్ట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికి బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక పద్మావతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిఆర్పి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనమితిలో చేరిన దర్గయ్యనాయక్




**రాయపర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త** మండలంలోని కోలన్‌పల్లి గ్రామానికి చెందిన పిడియస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు బంజార ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూక్య దర్గయ్యనాయక్ గురువారం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిమి రాజేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫేసర్ కోదండరామ్ సమక్షంలో తెలంగాణ జనసమితి పార్టీలో చేరారు.

# రాష్ట్రంలో ఇందిరమ్మరాజ్యం వస్తేనే సమస్యలు తీరుతాయి

**- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ఇందిరమ్మ రాజ్యాం ఏర్పాటుతోనే పేదల కష్టాలు తిరుగుతున్నాయని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలోని లెనిన్‌నగర్‌లో దొంతి నాయకత్వంలో 30 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దొంతి మాట్లాడుతూ పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాం రావాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజలు వారి సమస్యలను తెలుపుతూ మాకు పక్కా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, కాలనీలో సరియైన డ్రైనేజి వ్యవస్థ లేదని, సీసీ రోడ్లు లేక ఇబ్బందులన ఎదుర్కొంటున్నామని వలు సమస్యలు దృష్టికి తీసుకువచ్చారు. నవరంబర్ 30వ తేది ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఇందిరమ్మ రాజ్యాం వస్తుందని, ఎస్సీ, ఎస్టీలకు 6లక్షలు బీసీ, ఓసీలకు 5లక్షలు, ఇందిరమ్మ పక్క ఇండ్ల నిర్మాణానికి అందిస్తామని, రోడ్ల డ్రైనేజీల సమస్యను తప్పక పరిష్కారం చేస్తామని హామి ఇచ్చారు. కేసీఆర్ మాదిరిగా అబద్ధపు హామీలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వదని సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని వృద్ధులకు 4000 పెన్షన్ మహిళలకు 2500, ఉచిత బస్సు సౌకర్యం 500కు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, పేదవాళ్ల గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. సమావేశానంతరం లెనిన్‌నగర్‌లో వాడవాడన తిరుగుతూ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు తెలిపారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మహిళా నాయకురాల్లు గోనె పద్మ, పద్మాబాయి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే పిరికిపంద చర్యలు



**ఖానాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆపాలని ఈసీకి కాంగ్రెస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేయడం వారు ఓటమి భయంతోనే పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్న ఆన్‌గోయింగ్ పథకాలు రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, గృహలక్ష్మి పథకాలను మొదలగు వాటిని ఆపాలని కాంగ్రెస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేయడంపై వారి దుర్మార్గపు ఆలోచనను రైతులు అర్థం చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న వాటిపై కూడా వారు కక్ష సాధింపుతో ఫిర్యాదు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల ఓటమి భయంతో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న కరెంట్ కూడా ఆపాలని ఫిర్యాదు చేస్తున్నారని హెద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నీచ రాజకీయాలు ఏస్తున్న కాంగ్రెస్ పార్టీకి, రైతులుమేదావులు, యువకులు ఓటుతో బుద్ధిచెప్పాలని కోరారు. ఈ సమావేశంలో క్లస్టర్ బాధ్యులు షేక్ మౌలానా, తక్కళ్లపెల్లి రమేష్, గుగులోతు బాలునాయక్, షేక్ మస్తాన్, వల్లెపు శ్రీనివాస్, కోరె సుధాకర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, నాయకులు వెన్ను పూర్ణచందర్, ఒర్సు రవి, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొట్టకొట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**నల్లబెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్‌కు ముందే ఉన్న రైతు బంధు పథకాలను రైతులకు అందజేయకుండా ఉండాలని పేర్కొంటూ ఈ పథకంపై ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసి రైతుల పొట్టలు కొడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఆరు సంవత్సరాల నుండి రైతుబంధు పేరుతో వ్యవసాయ ఆర్థిక సహాయాన్ని అన్నదాతలకు అందిస్తుంటే ఈ పథకాన్ని చూసిన ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రపంచ స్థాయి నాయకులు శభాష్ అన్న సందర్భం గుర్తు మరిచి కాంగ్రెస్ నాయకులు ఇలా గతంలో ఉన్న పథకాలను రైలుకు ప్రజలకు అందకుండా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ పథకాలు రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులకు అందితే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేయరనే భయంతోనే ఇలా ఫిర్యాదు చేయడం విడ్డూరమన్నారు. ఇలాంటి ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడుతారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా గతంలో అందిన విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిషయంలో స్వాగతించాలే తప్పా ఇలా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి లబ్ధిదారుల నోరుకొట్టే ప్రయత్నం చేస్తే ఎలాంటి నాయకులకైనా పథనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్, ఎన్నికల మండల ఇంచార్జి చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, క్లస్టర్ ఇంచార్జిలు గందె శ్రీనివాస్‌గుప్తా, హింగ్లె శివాజీ, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పిటిసి బానోతు హరినాథ్‌సింగ్, నాయకులు సాంబారావు, ప్రకాష్, కోటిలింగాచారి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు ఆపాలనడం సిగ్గుచేటు



**చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

రైతన్నలకు తోడుగా నిలిచే రైతుబంధు ప్రోత్సాహక డబ్బులను ఆపాలని అనడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు అని మండల ఎన్నికల ఇంచార్జి రైతుబంధు సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అవన్నీ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అలాంటి రైతుల పెట్టుబడి కోసం డబ్బులు ఇస్తానంటే కాంగ్రెస్ కుట్ర పన్నుతుందన్నారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్ని అడ్డంకులు చేసిన రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామన్నారు. అలాగే ఎన్నికల్లో ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల కన్వీనర్ కందికృష్ణారెడ్డి, జడ్పిటిసి పత్తినాయక్, రైతుబంధు సమితి, మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జడ్పికో ఆప్షన్ సభ్యులు ఎండి రఫి, గ్రామ సర్పంచ్ మల్లయ్య, యూత్ మండల కన్వీనర్ కృష్ణచైతన్య, రామ్‌రెడ్డి, వీరారెడ్డి, బద్దునాయక్, సమ్మునాయక్, రవి, గఫార్, నరేందర్, సాంబయ్య, నర్సింగరావు, రమేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



**దుగ్గొండి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. మండల ప్రథమిక ఆరోగ్య కేంద్రం మల్లంపల్లి ఉపకేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామాల్లో గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేయాలన్నారు. సాదారణ కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. చిన్నపిల్లలకు వంద శాతం వ్యాక్సినేషన్ అయ్యేలా చేయాలన్నారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులకు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 8 ప్రాణాంతక వ్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు అయితే ఉచిత వైద్యం పారితోషికం, మందులు అందిస్తారన్నారు. గ్రామాల్లో ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందేలా చేయాలన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్లు, కిరణ్‌రాజ్, భరత్‌కుమార్, స్టాఫ్‌నర్సు మంజుల, హెల్త్ అసిస్టెంట్ రెహమాన్, ఏఎన్ఎం కోమల తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలి



**దుగ్గొండి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాల్లో తండాల్లో ప్రజలకు మౌళిక వసతులు కల్పించే విధంగా చేశారన్నారు. గ్రామ గ్రామాబిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా నిరతరం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. మరొక సారి నర్సంపేట నియోజకవర్గ ప్రజలు పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు, పాషం పోషాలు, రేవూరి సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి మోర్తాల రాజు, నాయకులు రాజీరు, చల్ల కిషన్, నల్లబెల్లి, శోభన్, మోర్తాల రాజేశ్వర్‌రావు, సాంబయ్య, బొమ్మెన శోభన్, కందికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి చేయూత

**చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎద్ద రమేష్‌కు తోటి మిత్రులు చేయూత అందించారు. రమేష్‌కు బ్రెయిన్ క్యాన్సర్ రావడంతో సర్జరీ చేయగా ఆసుపత్రి నుండి ఇంటికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న అతని పాఠశాల మిత్రులు రమేష్‌ను పరామర్శించి తన వంతు సహాయంగా రూపాయలు 26500 వారి కుటుంబానికి అందించి మనోధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో మిత్రులు చింతకాలయ లక్ష్మినారాయణ, మండల మల్లయ్య, నాంపెల్లి శ్రీనివాస్, లక్క స్వామి, ఒంటరి రాములు, మజ్జిక కుమారస్వామి, మొగులాజి ఈశ్వర్, దూపటి రమేష్, రాజన్న, ప్రభాకర్, కట్టయ్య, రాజవీరాచారి, లక్ష్మణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.






## పింఛన్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే

### ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి



**ములుగు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
దివ్యాంగుల సంక్షేమమే కేసిఆర్ లక్ష్యమని ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో గురువారం జరిగిన దివ్యాంగుల పెన్షన్ లబ్దిదారుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లు, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట వేశారని, ఒకప్పుడు రూ. 1000, రూ. 1500 ఉన్న పెన్షన్ ని 2016 చేసి, ఆ తర్వాత రూ. 3016 లు ప్రస్తుతం రూ. 4016 లు చేసిన ఘనత కేసిఆర్ దేనని ఆమె అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రేస్ పార్టీ నాయకులు నిలిపివేయాలని నివేధికలు ఇస్తున్నారని, అలాంటి వారిని నమ్మకూడదని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరంటు, రైతు బందు, రైతు బీమా లాంటి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్ వంట పథకాలతో అభివృద్ధి పథంలో బంగారు తెలంగాణను రూపొందిస్తున్నారని నాగజ్యోతి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి కేసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డు కమీషనర్ భూక్య దేవ్ సింగ్, అజ్మీర ధరం సింగ్, మహేష్, దివ్యాంగులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీతోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి

### బిజెపి నాయకులు తాటి కృష్ణ

### బిజెపి ఉపాధ్యక్షులు భూక్య జవహర్

**ములుగు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
బిజెపి పార్టీతోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చ అధికార ప్రతినిధి తాటి కృష్ణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్, పాలంపేట గ్రామాలలో భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను బూత్ కమిటీలను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అనంతరం కేశవాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో పాశం లక్ష్మి పరమపదించగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి తక్కళ్లపల్లి సుమన్ రావు, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిమట్ల తిరుపతి, నాయకులు గూడెపు సంతోష్, పైడాకుల మల్లేష్, గొల్లపల్లి రవి, ధర్మయ్య, సుధాకర్, రమేష్, నాగేశ్వర్ రావు, నాగరాజు, సమ్మారావు రాజశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ములుగులో కాంగ్రేస్ పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం

### ప్ల కార్డులతో నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ
### ప్రజా సంక్షేమాన్ని ఆపే కుట్రలు చేస్తున్న కాంగ్రేస్
### పెన్షన్‌లను రద్దు చేయాలని అంటున్న కాంగ్రేస్
### ఓటమి భయంతోనే పథకాలపై కాంగ్రేస్ ఫిర్యాదు
### లబ్దిదారులు కాంగ్రేస్ నాయకులను నిలదీయాలి
### రైతులకు కాంగ్రేస్ నాయకులు క్షమాపణ చెప్పాలి
### ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి
### తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి



**ములుగు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సీఎం కేసిఆర్ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్ర సంపదను పెంచి ప్రజల బాగోగుల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే కాంగ్రేస్ పార్టీ నాయకులు వాటిని రద్దు చేయాలని కుట్ర పూరితంగా ఫిర్యాదులు చేస్తున్నారని ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. టిఎస్ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ములుగులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలుసుకొని కాంగ్రేస్ నాయకులు దిక్కుతోచని స్థితిలో సంక్షేమ పథకాలను నిలిపి వేయాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నో ఏళ్లుగా నడుస్తున్న పథకాలను ఆపే కుట్ర చేయడం చూస్తుంటే కాంగ్రేస్ పార్టీకి ప్రజలపై ఏ మాత్రం ప్రేమ ఉందో అర్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో కేసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బందు, రైతు బందు వంటి పథకాలను నిలిపి వేయాలని అనడం ఎంత వరకు సమంజసమని నాగజ్యోతి అన్నారు. రాష్ట్రంలో 80 శాతం మంది రైతులు ఉన్నారని, వారిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి వారిని నోట్లో మట్టి కొట్టేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రేస్ నాయకులు ప్రజలు తగిన బుద్ది చెబుతారని తెలిపారు. రైతులకు పంట పెట్టుబడి సాయంగా అందించే రైతు బందు, యాసంగి సీజన్‌లో ప్రతీ సంసవత్సరం లాగే అందుతుందని తెలుసుకున్న కాంగ్రేస్ నాయకులు ఇలాంటి చర్యలకు పూనుకోవడం సరైంది కాదని అన్నారు. కాంగ్రేస్ నాయకుల పరిస్థితి చూస్తే రాబోయే రోజుల్లో రైతు బందుకు రాం రాం, 24 గంటల ఉచిత కరంటు కు చెక్ పెట్టే రీతిలో ఉందని పేర్కొన్నారు. బీడు భూముల తెలంగాణను సస్యశ్యామలం చేసి రైతులకు సిఎం కేసిఆర్ అండగా నిలుస్తుంటే కాంగ్రేస్ నాయకులు అధికారంలోకి రాక ముందే రైతులకు కష్టాలు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. పోడు భూములకు పట్టాలందించి రైతు బందు అందించి ఆదుకున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ప్రశ్నించే గొంతుకనని స్టేజీల మీద చెప్పుకునే సీతక్క కాంగ్రేస్ నాయకుల విధానాన్ని ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రేస్ నాయకులతో పాటు ఎమ్మెల్యే సీతక్కకు రైతుల పట్ల చిత్తశుద్ది ఉంటే రైతులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలిపారు. రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ 50 ఏళ్లుగా రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రేస్ పార్టీ నాయకుల కుటిల రాజకీయాలు ఎన్నికల సందర్భంగా బయట పడిందని అన్నారు. రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ విడుదల చేసిన ఎన్నికల మానిఫెస్టో తో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థుల డిపాజిట్ గల్లంతు అవుతుందని పేర్కొనా న్నరు. ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకొని కాంగ్రేస్ నాయకుల కుటిల రాజకీయాలకు తెర లేపుతున్నారని, రాష్ట్రంలో 10 సీట్లు కూడా గెలువలేమని తెలుసుకున్న కాంగ్రేస్ పార్టీ అగ్ర నాయకులు తప్పుడు పనులు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, రైతు బందు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, మాజీ ఎంపీపీ బేతెల్లి గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చెన్న విజయ్, పోరిక ధరం సింగ్, భూక్య దేవ్ సింగ్, వేల్పూరి సత్యనారాయణ రావు, గజ్జి నగేష్, కాకి పురుషోత్తం, భూక్య మురళి, ఆదిరెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన ఉపసర్పంచ్



**వెంకటాపూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ సాద రాజు, యూత్ కాంగ్రేస్ ప్రసిడెంట్ గణేష్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రేస్ పార్టీని వీడి బిఆర్ఎస్ చేరారు. అలాగే సీతక్క ప్రధాన అనుచరులు పీఆర్వో మంకిడి పూర్ణచందర్, ఇరుప విజయ, వాసం రమేష్ లు కాంగ్రేస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి నాగజ్యోతి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, వేములపల్లి బక్షపతి, దొడ్డపల్లి రఘుపతి, ఆకుతోట చంద్రమౌళి, సానికొమ్ము రమేష్ రెడ్డి, వేల్పూరి సత్యనారాయణ రావు, ఏర్ల వెంకన్న, ఉయ్యాల భద్రయ్య, చెన్న విజయ్ పాల్గొన్నారు.

## మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో భారీగా చేరికలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా కేంద్రంలో పలు పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్నారు. పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువావేసి సాదరంగా ఆహ్వానిస్తున్నారు. పలు గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. నర్సాపూర్ మండలం టెంబుర్ని గ్రామానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు చిన్న మల్లయ్య, అషన్న, రాములు, లక్ష్మణ్, రాజేశ్వర్, చంద్రయ్య, గంగయ్య, రాజు, సంజీవ్, శ్రీనివాస్, నరేష్‌తో పాటు పలువురు నాయ కులు, కార్యకర్తలు బీజేపీ నేత ఏలేటి మహేశ్వం రెడ్డి సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కల రమణరెడ్డి, ఏలేటి శ్రీకాంత్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
మామడ మండలంలోని కమల్‌కోట్ గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం, యాదవ సంఘం, దళిత సంఘాలకు చెందిన ముఖ్య నాయకులు, శ్రీనివాస్‌రెడ్డి, రాజేంధర్, ఎర్రరాజు, బాబయ్య, మల్లన్న, పెద్ద నర్సయ్య, రావుల లింగారెడ్డి, రమణతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, యునైటెడ్ యూత్ విశ్వహిందు యూత్, యువసేన యూత్ సభ్యులు పెద్ద ఎత్తున గురువారం రోజు బీజేపీలో చేరారు. అలాగే నల్దుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విద్యాకమిటి చైర్మెన్ గోపాల్‌రెడ్డి, నందు, సంతోష్, రాము, వకీల్, చిట్టిపెల్లి శేఖర్, విడిసి మాజీ చైర్మెన్ తోట నర్సయ్య, నాగరాజు, నాగన్న, రాజేశ్వర్, మహేష్, భీమేష్ తదితరులు బీజేపీలో చేరారు. వారికి మహేశ్వర్‌రెడ్డి కండువావేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ పట్టణం గొల్లపేట్ బీసీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట నారాయణ, శ్యామకూర భూమన్న, సూర రాజేంధర్, బోనగిరి సదాశివ్, శ్యామకూర పోశెట్టి, శ్యామకూర గంగయ్య, శ్యామకూర కిషన్, ఆనంద్, అంబకంటి విక్రమ్, సూర భాస్కర్‌తో పాటు పలువురు యువకులు బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి సమక్షంలోబీజేపీలో చేరారు.



# పదవుల కోసం కాదు ఈప్రాంతం అభివృద్ధి ముఖ్యం

## మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారయణ కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసి,సర్పంచులు

వెంకటాపురం(నూగూరు),అక్టోబర్27,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత మొదటి సారి మండల పర్యటనకి వచ్చిన బాలసాని లక్ష్మీనా రయణనికి ఘనస్వాగతం లబించింది. అయన వెంట నడవాలి అనుకునే కార్యకర్తలతో అయన సమావేశం నిర్వహించారు ఈకార్యక్రమంలో అయన వెంట కాంగ్రెస్‌లో భారీ చెరికలు జరిగాయి మండల వ్యాప్తంగా ఉన్న అయన అభిమా నులతో పాటు,మరికాల, నూగూరు ,బెస్తాగూడెం,బీసిమర్రిగూడెం,రాచపల్లి,మొర్రావాణిగూడెం,బర్లగూడెం ఎంపిటీసి,జెడ్పీడీసి పాయం రమణ అయన పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి అహ్వా నించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పదవుల కోసం పార్టీ మారలేదని భద్రా చలం నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీ మారాల్సి వచ్చింది అని ఇక్కడ రాజకీయంగా మా కుటుంబం ఎటువంటి పదవులు అనుభవించలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు రాజకీయంగా ఏస్థాయిలో ఉన్నా నిరంతరం



ఈప్రాంతం అభివృద్ధికోసమే తాపాత్రాయపడ్డాను అని ఇక్కడ అభివృద్ధి చేయాలని కాంక్ష తప్పా వేరే లేదన్నారు ఇక్కడ తాను తెచ్చిన నిధులతో అభివృద్ధి జరిగింది కాని ఇంకా ఏనాయకుడు ఇటువైపు చూసిన మంత్రిగాని,నాయకుడుగాని లేరన్నారు.తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు తన నిధులతోపాటు,తాను ఈప్రాతం గురించి వెళ్ళి మంజూరు చేపించిన నిధులు తప్పా ఈనియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే కాంక్ష బిఆర్ఎస్‌కి గాని,కేసిఆర్‌కిగాని లేదన్నారు తాను సూదీర్ఘరాజకీయ అనుభవంలో ఎప్పుడు స్వార్ధప్రయోజనాలకోసం పనిచేయలేదు అనేది తన వెంట నడిచిన ప్రతిఒక్కరి తెలుసన్నారు ఇప్పుడు కూడా కాంగ్రెస్లఒకి తాను మారిన ఎవరిని పార్టీమారమని గాని ఒత్తిడి తీసుకువచ్చిన సందర్భం కూడా లేదని నన్ను నమ్మి వచ్చినవారికి అండగా ఉంటానన్నారు ఈరోజు తనకోసం ఇంతమంది కాంగ్రెస్‌పార్టీలోకి రావడం అనందాన్ని ఇచ్చింది భవిష్యత్‌లో కూడా వారికి ఎటువంటి లోటు రాకుండా చూసుకుంటా అని అన్నారు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి అందరం కలికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి తోడ్పతాం అన్నారు అనంతరం జెడ్పిటీసి పాయం రమణ మాట్లాడుతూ రాజకీ యల్లోకి రావడానికి బాలసానే ముఖ్య కారణం అని వారు ఎటువంటి నిర్ణయం తీసు కున్నా అయన వెంట నడవడానికి సిద్దంగా ఉండి ఈరోజు కాంగ్రెస్‌లో చేరడం జరిగింది అని భవిష్యత్‌లో కూడా అయన అదేశాల మేరాకు ఈప్రాతంలో పనిచేస్తా అని నాతోపాటు కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్‌లు కూడా అదేవిధంగా పనిచేస్తారు అని అందరం కలికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయానికి కృషిచేస్తాం అని తెలిపారు ఈకార్యక్రమంలో మండల అద్యక్షుడు సయ్యద్ హుస్సేన్,సోసైటీ అద్యక్షుడు చిడెం మొహన్‌రావు,మన్యం సునీల్, సర్పంచ్‌లు సత్యవతి,ఇండ్ల లలిత,సమ్మయ్య, లాలిబాబు, సమ్మయ్య,బాలసాని వేణు, మధు,గాండెర్ల నాగేశ్వరావు,మంచర్ల బిక్షపతి,తోట క్షను,చిడెం నాగేశ్వరావు తదితరులు పాల్గోన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి ఒక్క బిఆర్ఎస్ పార్టితోనే సాధ్యం

గార్ల, అక్టోబర్26 ప్రభాతవార్త:

వెనుకబడిన గ్రామాలతో పాటు అన్నిగ్రామాలు, అన్నివర్గాల అభివృద్ధి సాధించాలంటే ఒక్క బిఆర్ఎస్ పార్టితోనే సాధ్యమని, మరింత అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించాలని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ అన్నారు. రానున్న అసెంబ్లి ఎన్నికలలో భాగంగా గురువారం మండల పరిధిలో బాలాజీతండా, శేరిపురం, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, చిన్న బంజ రాతండా పంచాయితీలలో ఇంటింటి ప్రచారంలో ఆమే పాల్గొన్నారు. ఈసందర్బంగా ఇంటింటి ప్రచారంలో మహిళలు మంగళ మరతులు పట్టి స్వాగతం పలికి ఆశీర్వదించారు. గత65సంవత్సరాల కాలంలో ఇతర పార్టి హయాంలో ఏనాడు ఇలలనందు నియోజవర్గం అభివృద్ధిని పట్టించుకున్నా పాపానపోలేదన్నారు. నియోజకవర్గంపై ఎలాంటి అవగాహన లేకుండా అభివృద్ధి చేస్తామని ప్రజల్లోకి ఓట్లకోసం వస్తున్న వారికి తగిన బుద్ది చెప్పాలని ,నియోజకవర్గంలో ప్రతిగడప గడపకు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని అభివృద్ధికి కృషిచేసి సగర్వంగా ప్రజల వద్దకు మరోసారి వస్తున్నాన్నారు. గెలిపించాకా కెసిఆర్ ప్రకటించిన ఎన్నికల మెనిఫెస్టో ప్రతిఒక్క పథకాన్ని ఖచ్చితంగా అమలు చేసి అభివృద్ధి చూపుతామని హామీ ఇచ్చారు. తొలుత శేరిపురం పంచాయితీలో రైతుపోలాల వద్ద రైతులకు రైతుబంధు రాకుండా కుట్రచేస్తున్న కాంగ్రేస్‌పార్టికి వ్యతిరేకంగా చేస్తున్న నిరసన ర్యాలీలో పాల్గొని సంఘభావం తెలిపి రాష్ట్రంలో కెసిఆర్ రైతులకు అండగా ఉంటారని మహబూబాబాద్‌జిల్లా ఛైర్‌పర్సన్ ఆంగోత్ బిందుతో కలిసి ఆమే భరోసా ఇచ్చారు. మెనిపెస్టోలోని సౌభాగ్యలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు 3వేలు బృతి, రైతుబంధు 16వేలకు పెంచడం,



వికలాంగుల పెన్షన్ 6వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్టపరిమితి 15లక్షలకు, వంటగ్యాస్ 4వేలకే అందించబోతామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, సర్పంచులు, ఎంపిటిసిలు, ధరావత్‌సక్రు, మండల నాయ కులు, హరినాయక్, శ్రీనాద్, తాళ్ళూరి శ్రీనివాస్, అభిమానులు, తదితరులున్నారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

## -ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్

నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

రాభోయే ఎన్నికలను శాంతియుతంగా జరపడం కోసం ఆయా పార్టీలతో పాటు గ్రామాల ప్రజలు సహకరించాలని వరంగల్ ఈస్ట్‌జోన్ డీపీసీ రవీందర్ అన్నారు. గురువారం పట్టణం లోని చెక్‌పోస్టుతో పాటు పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అనంతరం లక్నెపల్లి గ్రామంలో గ్రామ స్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా నిర్వహించే ఎన్నికలను సామరస్యంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎలాంటి వ్యక్తిగత కక్ష్యలు రాజకీయ గొడవలకు దిగకుండా ప్రశాం తంగా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియో గించుకో వాల న్నారు. ఈ కార్యక్ర మంలో



ఏసీపీ తిరుమల్, సిఐలు రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

రాభోయే అసెంబ్లీ ఎన్నికలు శాంతి యుత వాతా వరణంలో జరగాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. మండలం లోని తొగర్రాయి గ్రామంలో గురువారం ఎన్నికలపై పోలీసులు ప్రజలకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే అసెంబ్లీ ఎన్నికలకు ప్రజలు సహక రించాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఎన్నికలు సజావుగా కొనసాగాలన్నారు. . ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరు సహ కరించా లన్నారు. ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఏసిపి తిరుమల్, సిఐ కిషన్, ఎస్ఐ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



**ఖానాపురంలో....**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ గురువారం మండలంలోని మంగళ వారిపేట గ్రామం వద్ద వాహనాల తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొన సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల న్నారు. 24 గంటల పాటు వాహనాలను పరిశీలిం చాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత చర్యలను చేపట్టాలన్నారు.

# ఆడపిల్ల పుడితే ఐదు వేలు ఇవ్వడం వాస్తవమే-శ్రీనివాస్

హన్మకొండ ప్రతినిధి,ప్రభాతవార్త



ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామానికి చెందిన గుర్రపు(గంప)శ్రీనివాస్ కంగన్ వాటర్లో జాబ్ చేస్తూ దామెర గ్రామానికి ఎదో మంచి చేద్దామన్న దృడ స oకల్పంతోదసరాకు ముందు దామోర గ్రామంలో ఆడపిల్ల పుడితే బంగారు తల్లి పేరుతో ఐదు వేల రూపాయలను వారి పేరు మీద బ్యాంకులో జమ చేస్తామని శ్రీనివాస్ అన్నారు.దసరా రోజున ప్రామిస్ కూడా చేసినట్లు వారన్నారు.ఈ సందర్భంగా గుర్రపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజుల్లో మూడ ఆచారాలపై ప్రజలు నమ్మకం పెట్టుకునిప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో గ్రామాల్లో ఆడపిల్ల అని తెలుసుకుని బ్రున హత్యలు చేపిస్తూ మహా తప్పు చేస్తున్నారని అన్నారు.కానీ ఆడపిల్ల అంటే ఇంటికి బంగారు లక్ష్మిఅని ప్రజలు తెలుసుకోవాలన్న సంకల్పంతో ఈ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆడపిల్ల పుట్టిన వెంటనే తంఢ్రి తల్లి ఆధార్ నామిని పాప బర్త్ సర్టిఫికేట్ ఇస్తే సరిపోతుందని అన్నారు.

# సీనియర్ నాయకులుగా ఉంటూ చిల్లరగా దిగజారడం శోచనీయం

## - నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది

నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతూ సీనియర్ నాయకులుగా



ఉంటూ చిల్లరగా దిగజారడం శోచనీయమని నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞత లేని ఆలోచనలు ప్రతిపక్ష నాయకులవన్నారు. వారికి నీతి మాలిన పనులు తప్పా, మరొక ఆలోచనలు లేవన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిల్లీలో ఉన్న ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం దుర్మార్గమన్నారు. సీనియర్ నాయకులుగా ఉంటూ, ఇలా చిల్లరగా దిగజారడం అత్యంత శోచనీయమన్నారు. ఎప్పటి నుండో అమలవుతున్న పథకాలను ఆపాలని కోరడం ప్రజల సంతోషాలను ఓర్వలేని తనమన్నారు. దీనిని నిరసిస్తూ ప్రజల వారి వైఖరిని తిప్పి కొట్టాల్సి న అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌పైకి వచ్చిందే. అవినీతి అక్రమాల పునాదుల మీదనే రూ. 66 లక్షలపై చిలుకు రైతులకు రైతుబంధు డబ్బులు పడాల్సి న సందర్భమన్నారు. గృహలక్ష్మి పథకం వారికి ఏ అకౌంట్లో డబ్బులు పడాల్సి ఉంది. కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు రవాల్సి ఉంది. పేదలు బాగుపడే పథకాలను వ్యతిరేకించడం మంచి పద్దతి కాదన్నారు. సాగునీటి విద్యుత్ సరఫరాను కూడా ఆపాలనుకునే ఆలోచనలో ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, నాగిశెట్టి పద్మప్రసాద్, నాయకులు మండల శ్రీనివాస్, కోమాండ్ల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలను పెంచాలి

నల్లబెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి అవగాహన కల్పించడంతో పాటు ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా వైద్యాధి కారి వెంకటరమణ పేర్కొ న్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య శాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టికతో పాటు వైద్యశాలలోని గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సీతాకాలం సమయంలో దగ్గు, ఆస్తమా జలుబు లాంటి వ్యాదులు వచ్చే ప్రమాదం ఉందని, వీటి పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండి చికిత్సనందించాలని ఆయన సూచించారు. విధుల పట్ల ఇర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. వీరి వెంట స్థానిక వైద్యాధికారి పి.బి.ఆచార్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన కాలనీ రోడ్డుకు మోక్షం ఎప్పుడు ?

**కోర్టు ఆదేశాలే కాదు కమిషనర్ ఆదేశాలు పట్టించుకోని ఎసిపి**

**రోడ్డు లేక ఏండ్ల తరబడి కాలనీ వాసుల తిప్పలు**

**బల్దియా ప్రజావాణికి కాలనీ వాసులు ప్రదక్షిణలు**

**సాకుల వెతుకులాటలో బల్దియా అధికారులు**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*





గ్రేటర్ మహానగరం 4వ డివిజన్‌లోని రెడ్డి కాలనీ శ్రీరంగ హస్పిటల్ పరిధిలోని గల కాలనికి మాస్టర్ ప్లాన్ ప్రకారం 15 అడుగుల సర్వీస్ లైన్ రోడ్డును అక్రమించి ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరిగింది. అదే కాలనీకి చెందిన కొంతమంది స్థానిక పెద్దలు బల్దియా, కుడా చుట్టూ తిరిగి ఏండ్ల తరబడి అధికారులు, సిబ్బంది చెప్పే సాకులు విని విసిగి వేసారి పోయారు. ముడుపులు చెల్లించినా న్యాయం జరగదని భావించుకున్న స్థానిక పెద్దలు కోర్టును ఆశ్రయించారు. న్యాయంగా పోరాడి రోడ్డును ఆక్రమించిన ఇండ్లను చట్టబద్దంగా కూల్చివేయాలనే హైకోర్టు ఆర్డర్‌ను తీసుకుని ఇక బల్దియా చుట్టూ ప్రదక్షిణలు మొదలు పెట్టారు. ఇటీవల ఆస్థానిక పెద్దలు, కాలనీ వాసులు, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిసి హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపీలను, ఆక్రమించిన రోడ్డు ఫొటోలను జతపరిచి కమిషనర్‌కు సమర్పించారు. అందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే అడిషనల్ డైరెక్టర్ వెంకన్నకు హైకోర్టు ఆదేశాల ప్రకారం రోడ్డును ఆక్రమించి నిర్మించిన భవనాలను సుమారు పది రోజుల్లో తగిన సిబ్బందితో వాటిని తొలగించాలని ఆదేశించారు. కాగా ఆదేశాలను అడిషనల్ డైరెక్టర్ వెంకన్న ఆ పరిధికి సంబంధించిన ఎసిపి అధికారి ఖలీల్‌కు అప్పగించారు. బల్దియా కమిషనర్, అడిషనల్ డైరెక్టర్ ఆదేశించి సుమారు 45 రోజులు కావస్తున్నా ఎటువంటి పురోగతి లేకపోగా కాలనీ వాసుల ఫోను లిప్టు చేయకపోవడంతో కాలనీ పెద్దలు బల్దియా అడిషనల్ డైరెక్టర్ వెంకన్న దగ్గరకు వెళ్లి మొరపెట్టుకున్నారు. వారి ఎదుటనే సదరు ఎసిపి ఖలీల్ స్థానిక పెద్దలతో తాను బదిలీ అయ్యే సమయం వరకు చేయిస్తానని ఉన్నతాది .కారి ముందే వెంటకారంగా మాట్లాడుతున్నాడని కాలనీ పెద్దలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బల్దియా కమిషనర్ సంబంధిత ఉన్నతాధికారి ముఖ్యంగా కోర్టు ఆదేశాలను కూడా పట్టించు కోకకుండా బేఖాతర్ చేస్తున్న ఎసిపిపై తగిన చర్యలు తీసుకుని రోడ్డును ఆక్రమించి నిర్మించిన భవనాలు వెంటనే తొలగించాలని కాలనీ వాసులు, పెద్దలు కమిషనర్‌ను వేడుకుంటున్నారు.

# గడపగడపకు కొండా సురేఖ కార్యక్రమం

**జోరుగా కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాల ప్రచారం**

**గెలుపు తిలకం దిద్దిన 41వ డివిజన్ ప్రజలు**

**ఆదరిస్తున్న ప్రజలకు పాదాభివందన**

**మాజీమంత్రి కొండా సురేఖ**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*





రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి రాగానే హామీలన్నింటిని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని మాజీ మంత్రి కొండా సురేఖమ్మ అన్నారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని గడప గడపకు సురేఖమ్మ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటి ప్రచారంలో భాగంగా 41 డివిజన్‌లోని మిల్స్ కాలనీ, రంగశాయిపేట సెంటర్, ముస్లిం వాడ, విశ్వనాథ కాలనీ, మాలబస్తి, హరిజన వాడ, శంభునిపేట (పార్మసీ సెంటర్) ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందించారు. ప్రజా శ్రేయస్సు ఒక కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ గెలుపుకు యువత కృషి చేయాలన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను అందరూ బలపర్చాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అట్టడుగు వర్గాల నుంచి సంబడ వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్లు, మహిళ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది

**- నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది కాంగ్రెస్ గాలి వీస్తోంది ఈ గాలిలో బిఆర్ పార్టీ కొటుకుపోతుందని 63వ డివిజన్ ప్రజా దీవెన యాత్రతో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కాజిపేటచౌరస్తా, శివాలయం, నుండి ప్రజాదీవెన యాత్ర ప్రారంభమై, కృష్ణనగర్ కాలనీ, హనుమాన్‌గుడి, జూపల్లి మార్కెట్ మసీద్, వడ్డరి బస్తీ, సత్తయ్య సెట్, బిల్డింగ్ రోడ్డు, వేలంగాని స్కూల్, సెయింట్ ఆన్స్ స్కూల్‌బ్యాక్ సైడ్, విద్యానగర్, వాటర్ ట్యాంక్ బ్యాక్ సైడ్, మీదుగా సాగి విష్ణుపురి మూడు సింహాల విగ్రహం వద్ద ముగుస్తుంది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ కాంగ్రెస్ పార్టీ అడిగిని ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక ప్రజల్లో తాము ఎక్కడ చులక అయిపోతనో అనే ఉద్దేశంతో నాపై కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాడన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేల నన్ను ధైర్యంగా ఎదుర్కోలేక నా కార్యకర్తర్‌పై బురద చల్లడానికి బిఆర్ఎస్ నాయకులు కుతంత్రాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెలలోపే సంక్షమ్ర పథకాలు ప్రజలకందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్, టిపిసిసి ఎస్‌సి డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ ఎంపి.ఆనందర్, సీనియర్ నాయకులు మహ్మద్ అంకూస్, ఇప్ప శ్రీకాంత్, కూర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అవగాహన తప్పనిసరి

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**సెక్టార్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



సెక్టార్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అవగాహన అవసరం వరంగల్ (తూర్పు) ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాయంలోని కౌన్సిల్ హాల్‌లో సెక్టార్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం 80 సంవత్సరాలు పైబడిన వృద్ధుకు 12 డి ఫారం ద్వారా ఇంటి నుంచి ఓటు వేసే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఫారం 12 అందజేయాల్సి ఉంటుందని, స్థానిక నియోజకవర్గంలో నివసిస్తూ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు డ్యూటీ సర్టిఫికెట్ ఫారం 12 ఎ, 12 డి అందజేయాలన్నారు. సర్వీస్ ఓటర్లు కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా సెక్టార్ అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్‌పై ఉన్న సందేహాలను మాస్టర్ ట్రైనీలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషన్ అనిసుర్ రషీద్, తహసీల్దార్ ఇక్బాల్, మాస్టర్ ట్రైనర్లు సందీప్ కుమార్, నాగేశ్వరరావు, ఎన్నికల డిటి మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# చౌటపల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన ఎంఇవో

*పర్వతగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



మండలం లోని చౌటపల్లి ప్రాథమిక ఉన్నత పాఠ శాలలో గురువారం మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు సమ్మెటీవ్ 1 రీక్షా ఫలితాలను పరిశీలించారు విద్యార్థులు సాధించిన ఫలితాల ఆధారంగా విష బోధన తీరులను మార్పులు చేసుకోవాల్సిందిగా ఉపాధ్యాయులకు సూచనలు చేయడం జరిగింది. రాభోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం మండల విద్యావనరుల కేంద్రంలో ఎమ్మార్సీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అదేవిధంగా సీసీఈ మార్క్స్ ఎంట్రీ, సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా వచ్చే ఆన్లైన్ కార్యక్రమాలన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఎమార్మర్సీ సిబ్బందిచి సూచించారు. పాఠశాలల సందర్భనలో చౌటపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆచార్య ప్రద్యుమ్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రమేష్, చౌటపల్లి ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శెట్టి సోమయ్యలు పాల్గొన్నారు. ఎమ్మార్సీ సిబ్బంది సమీక్ష సమావేశంలో శిల్ప, జయరామ్, ప్రవీణ్, శ్రీనివాస్, లోకేష్, సుధ, రజిత సంధ్యలు పాల్గొన్నారు.

# జనగామ వార్త



# నియోజకవర్గాల వారీగా పోలింగ్ సిబ్బంది కేటాయింపు

## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆధ్వర్యంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేశామని తెలిపారు. ఈనెల 30, 31వ తేదీలలో జనగామ ఏబీవీ డిగ్రీ కాలేజీ, పాలకుర్తి సాంఘిక సంక్షేమశాఖ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, స్టేషన్‌ఘన్‌పూర్ విద్యాజ్యోతి డిగ్రీ కాలేజీలలో మాస్టర్ ట్రేనర్స్‌చే ఎన్నికల సిబ్బంది పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ సీపీఓ ఇస్మాయిల్, డీఈవో రాము, జిల్లా సాంకేతిక వైజ్ఞానిక అధికారి కె.రాంప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, ఈడీఎం దుర్గారావు, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, మన్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

జనగామ టౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలోని పాత వీబీఐటీ ప్రస్తుత మహాత్మా జ్యోతిరావుపూలే కాలేజీలో నిర్వహించబోయే అసెంబ్లీ ఎన్నికలు-2023 సంబంధించిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం డీసీపీ సీతారాం, రిటర్నింగ్ అధికారులు (అదనపు కలెక్టర్) రోహిత్‌సింగ్, మురళీకృష్ణ, రామ్మూర్తిలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఈసందర్భంగా కౌంటింగ్ కావాల్సిన రూముల వివరాలు, భద్రతా చర్యలు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట కలెక్టరేట్ ఏవో రవీందర్, ఎన్నికల నోడల్ అధికారి వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## పొన్నాలకు ఘనస్వాగతం

జనగామ, అక్టోబరు 26 ప్రభాతవార్త :



బీఆర్ఎస్‌లో చేరిన తరువాత తొలిసారి జనగామకు చేరుకున్న పొన్నాల లక్ష్మయ్యకు జనగామ జిల్లా పెంబర్తి కళాతోరణం వద్ద బీఆర్ఎస్ నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ మేరకు పొన్నాల లక్ష్మయ్య కళాతోరణం వద్ద ఉన్న హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. పెంబర్తి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పొన్నాల మాట్లాడుతూ నలబై సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో నేను ఏ రాజకీయ కార్యక్రమం మొదలుపెట్టినా పెంబర్తి ఆంజనేయస్వామి దేవాలయంలో పూజ చేసి ప్రారంభించడం జరిగిందన్నారు.నేను ఏ నిర్ణయం తీసుకున్నా నాకు తోడుగా ఉండే గ్రామం పెంబర్తి అని, ఈ పెంబర్తి గ్రామంలో ఉన్న ప్రతీ ఒక్కరితో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, తనకు స్వాగతం పలకడానికి వచ్చిన ప్రజలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం అక్కడినుంచి జనగామకు వచ్చారు. అనంతరం ఆయన పార్టీ కార్యాలయం చేరుకుని కార్యకర్తలనుద్దేశించి పలు సూచనలు చేశారు. స్వాగతం పలికిన వారిలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్నె సిద్దిలింగం, సర్పంచ్ అంబాల అంజనేయులుగౌడ్, నాయకులు డాక్టర్ రాజమౌళి, ఇబ్రహీం, వేణు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టివేత

తరిగొప్పుల, అక్టోబరు 26 ప్రభాతవార్త :



మండలపరిధిలోని వెంకట్‌తండా దగ్గర గురువారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఉదయం సమయంలో ముడావత్ ఇస్రా తన ఇంటివద్ద ప్రభుత్వ నిషేధిత గుడుంబాను విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడిచేసి పట్టుకొని విచారించగా సరఫరాను గండిపల్లి గ్రామానికి చెందిన ముడావత్ సీవ్లా, భోజ్యా గండిపల్లి అని తెలుపగా వారిపై కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు. పట్టుకున్న వారిలో పోలీసు సిబ్బంది భిక్షపతి, బాలాజీ ఉన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జఫర్‌గఢ్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ క్లస్టర్ ఇన్‌చార్జిలు, సీనియర్‌నాయకులు, కార్యకర్తల సహకారంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బ్రహ్మారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి ఇల్లందుల బేబి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి వాయువేగంతో జరగాలంటే కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, 24గంటల కరెంటు, కేసీఆర్ కిట్టు, ఆసరా పెన్షన్‌లు తదితర పథకాలను అందించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా తీగారం, తిమ్మంపేట, తమ్మడపల్లి ఐ, హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్, తమ్మడపల్లి జి గ్రామాలతోపాటు క్లస్టర్ ఇన్‌చార్జ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా నరగామాల నాయకులు ఎర్ర నరేష్, గాదెపాక అనిత సుధాకర్ బాబు, మంద మల్లయ్య, గోనె జయపాల్‌రెడ్డి, తాటికాయల అశోక్, పొన్నాల జ్యోతి, నాగరాజు, ఎంపీటీసీలు గోనె సంధ్యరాజేష్,యార నీలమ్మ, సోమిరెడ్డి, రాజు, పెండ్లి స్వామి పాల్గొన్నారు.

## పెద్దబాయ్‌తండా వార్డుసభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : కొడకండ్ల మండలంలోని పెద్దబాయి తండా గ్రామ బీఆర్ఎస్ పార్టీ నుంచి అధికార పార్టీ విధానాలు నచ్చక హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో గ్రామానికి చెందిన వార్డుసభ్యులు వాంకుడోతు ప్రవీణ్, వాంకుడోతు యాకూబ్, బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు మహేశ్, నాయకులు వాంకుడోతు సుధాకర్, వాంకుడోతు అనిల్‌లు కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఈసందర్భంగా ఝాన్సీ రెడ్డి వారికి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి ప్రసాద్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మహేందర్, చేరికల కమిటీ అధ్యక్షుడు కీసర సునీల్‌రెడ్డి, యాకూబ్ వీర్యానాయక్ పాల్గొన్నారు.



## ఈనెల 28న జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

చిల్పూర్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జిల్లాపార్టీ అధ్యక్షులు సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్నపెండ్యాల గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. ఈసారి సీఎం కేసీఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా మన ఎమ్మెల్యే అభ్యర్థి కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడం జరిగిందని అదేవిధగా మేనిఫెస్టో గురించి వివరించడం జరిగిందన్నారు. ఈనెల 28న జరిగే ప్రజా ఆశీర్వాద సభకు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని తెలిపారు. సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడినడ, కోఆర్డినేటర్ యాదగిరి, ఎంపీటీసీ ఉమ సమ్మయ్య, ఇల్లందుల సుదర్శన, గడ్డమీది వెంకటస్వామి, బత్తుల రాజన్‌బాబు, ఇల్లందుల హరిబాబు, గజ్జెల దామోదర్ పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీచేసిన ఎస్ఐ వినయ్‌కుమార్

చిల్పూర్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలంలో ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను గురువారం తనిఖీచేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకులు యాభైవేల లోపు మాత్రమేతీసుకెళ్లాని, అంతకంటే ఎక్కువ తీసుకెళ్లితే తప్పనిసరిగా ప్రూఫ్ ఉండాలని తెలిపారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని తెలిపారు. తనిఖీలలో హెడ్‌కానిస్టేబుల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది.. ఆరు గ్యారంటీలను అమలు చేస్తుంది

## -ప్రచారంలో కాంగ్రెస్

## అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారంటీలను ఇస్తుందని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు ఇరువైపులా వ్యాపార, వర్తకులతో ఆప్యాయంగా అందరిని పలకరిస్తు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అందచేస్తుందని, కాంగ్రెస్ అందించే గ్యారంటీ కార్డులలో మొదటిది మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2500, రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండవది రైతుభరోసా పథకం కింద ప్రతీ ఏటా రైతులకు, కౌలురైతులకు ఎకరానికి ఏడాదికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంట క్వింటాల్‌కు రూ.500బోనస్, మూడవ పథకం గృహ జ్యోతి పథకం కింద ప్రతీ కుటుంబానికి ప్రతినెల



200యూనిట్ల ఉచిత విద్యుత్, నాల్గవ పథకం ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లులేని వారికి ఇంటిస్థలం, ఇంటినిర్మాణంకోసం రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250చ.గ. ఇంటిస్థలం ఇవ్వబడునన్నారు. ఐదవ పథకం యువ వికాస పథకం కింద విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు, ఆరవ పథకం వృద్ధులు, వితంతువుల, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4వేల పెన్షన్, పేదలకు 10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అని తెలిపారు. ఈ పథకాలను అందించేందుకు గాను కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, కంచరాములు, చారబుడ్ల దయాకర్‌రెడినడ, పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జిల్లా నాయకులు ఉడత రవి, మేడ శ్రీనివాస్, గంగరబోయిన మల్లేశ్, కౌన్సిలర్లు, రామగళ్ల అరుణ విజయ్‌కుమార్, ముస్యాల చందర్, మంత్రి శ్రీశైలం, గాదెపాక రాంచందర్, మోటె శ్రీనవాస్, నాయకులు ఆలేటి సిద్దిరాములు, బొట్ల నర్సింగరావు, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, పట్టూరి శ్రీనివాస్, బందారు శ్రీనివాస్, శ్రీరాం శ్రీనివాస్, జాయ మల్లేశ్, వేముల మల్లేశ్, కొడెం శ్రీనివాస్, పూజారి రమేష్, యండి. ఇస్మాయిల్, బొంతపల్లి నాగరాజు, బిర్రు సత్యనారాయణ, కోట నాయక్, పిక్క బీరప్ప, సిద్దులు, వెంకటేష్, శ్రీశైలం, కమలాకర్, బేగం, అజారుద్దీన్, నర్సింహులు, లక్ష్మీ, యాదగిరి, నరసింహ, దాసరి క్రాంతి, మధు, నాంపల్లి అశోక్, బుర్ర కరుణాకర్, వరుశరాములు, ప్రవీణ్, శేఖర్, కిరణ్, భాస్కర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## పొన్నాలను కలిసిన లింగాలఘణపురం మండల నాయకులు

జనగామ, అక్టోబరు 26 ప్రభాతవార్త :



కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన తొలిసారి జనగామ జిల్లాకేంద్రానికి విచ్చేసిన పొన్నాల లక్ష్మయ్యను లింగాలఘణపురం మండలపార్టీ నాయకులు వర్ఫ్ బకమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా పొన్నాల లక్ష్మయ్యను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, పాక్స్ డైరెక్టర్ గోనుల శ్రీనివాస్, తీగల శ్రీనివాస్‌గౌడ్, బోయిని రాజు, బొల్లంపల్లి మహేందర్, బైరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో డీసీపీ ప్రత్యేకపూజలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : కొడకండ్ల మండలకేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో గురువారం జనగామ జిల్లా డీసీపీ సీతారాం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ పూజారి సిద్దాంతి పాలకుర్తి గౌతమ్‌శర్మ ఆధ్వర్యంలో డీసీపీ సీతారాంకు స్వాగతంపలికారు. అనంతరం డీసీపీకి తీర్థప్రసాదాలు అందచేశారు. స్థానిక ఎస్ఐ శ్రావణ్‌కుమార్, సిబ్బంది కుమార్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు నిర్భయంగాఓటు హక్కును వినియోగించుకోవాలి

### - రఘునాథపల్లిలో స్పెషల్ పోలీసుల కవాతు

రఘునాథపల్లి, అక్టోబరు 26 ప్రభాతవార్త :



ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని రఘునాథపల్లి రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల భద్రతలో భాగం గా మండల కేంద్రంలో గురువారం రఘునాథపల్లి సీఐ నేతృత్వంలో ఆర్మ్డ్ స్పెషల్ పోలీసు బలగాలు, సివిల్‌పోలీసులు కలిసి కవాతు నిర్వహించారు. ఎన్నికలు జరిగేందుకుగాను ప్రతీ ఓటరు ఎలాంటి ఒత్తిడిలేకుండా భయాందోళనలకు గురికాకుండా తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు భరోసా కల్పిస్తూ కవాతును నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. అసాంఘిక శక్తులు ఎలాంటి సమస్యలు సృష్టించినా కఠినచర్యలు ఉంటాయని ఈ కవాతు ద్వారా హెచ్చరికలుజారీచేశారు. మండలకేంద్రంలోని ఖిలాషాపూర్ క్రాస్ రోడ్డునుంచి ప్రారంభమైన కవాతు రఘునాథపల్లి ప్రధాన వీధుల గుండా అండర్‌పాస్‌నుంచి జనగామ వైపుగల హెచ్‌పీ పెట్రోల్ పంపు వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఎస్ఐ చాగర్ల రఘుపతి, లింగాలఘణపురం ఎస్ఐ ప్రవీణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### -కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర

చిల్పూర్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



చిల్పూర్ మండల పరిధిలోని ఫతేపూర్, గార్లగ డ్డ, వంగాలపల్లి, నష్కల్ గ్రామా లలో గడపగడప కాంగ్రెస్ కార్య క్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరకు స్థానిక ప్రజలు తమ సమస్యలను తెలియచేస్తూ వారి గ్రామాలలో సరైనటువంటి రోడ్డుమార్గాలు, బస్సు సౌకర్యం లేదని, ఇప్పటివరకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మాట చెప్పడం కానీ కట్టడం చేయలేదని తెలిపారు. ఈసందర్భంగా సింగపురం ఇందిర మాట్లాడుతూ సోనియా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు తప్పకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని, గ్రామపంచాయతీలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి చెప్పాలని ప్రశ్నించారు. ఆ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల కానీ, వైద్యశాల కానీ కట్టించారా.. అంగన్‌వాడీ సెంటర్ మంజూరు చేశారా.. గ్రంథాలయాలు ఏర్పాటు చేశారా కనీసం ఒక్క రేషన్ షాపునైనా కేటాయించారా అని ప్రశ్నించారు. ఇవేవీ ఈ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేయకుండా కేవలం రాజకీయ లబ్ధికోసమే తండాలను జీపీలుగా మార్చిందన్నారు. కార్యక్రమంలో లింగాల సుభాష్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, మండల బీసీసీ అధ్యక్షులు బాలరాజు, పాక్స్ డైరెక్టర్ ఉమ్లానాయక్, మహిళ అధ్యక్షురాలు గాజుల రజని, మండల మహిళ అధ్యక్షురాలు శోభ, ఉపాధ్యక్షురాలు సుప్రియ, రవి, రాజు, మదన్, సీనియర్‌నాయకులు బాలరాజు, తిరుపతి, రామ్‌లాల్, వెంకట్రాం, హుస్సేన్, అనిల్, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి మహిళ ఆత్మహత్య

బచ్చన్నపేట, అక్టోబరు 26 ప్రభాతవార్త : గడ్డి మందుతాగి ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మండలంలోని దబ్బగుంటపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చెక్కల కనుకవ్వ(51)తోపాటు ఆమెకు ఇద్దరు చెల్లెలు ఉన్నారని, తన తల్లిపేర ఉన్న భూ వాటా విషయంలో ముగ్గురి మధ్య వివాదం తలెత్తడంతో మనస్థాపం చెందిన కనకవ్వ ఈనెల 24న గడ్డిమందు తాగి అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో బుధవారం రాత్రి మృతిచెందింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## గడపగడపకు బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారం

చిల్పూర్, అక్టోబరు 26 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలంలో కడియం శ్రీహరి పిలుపు మేరకు మండల పరిధిలో గ్రామాలలోని పల్లగుట్ట, చిల్పూర్, చిన్నపెండ్యాల, శ్రీపతిపల్లి, లింగంపల్లి, కొండాపూర్‌లలో బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, కొయ్యడ రాందాస్, ఏదునూరి రవీందర్, లోడంగజిత, రవీందర్, ఉద్దెమారి రాజ్‌కుమార్, మండల ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజన, అధ్యక్షులు, గ్రామశాక అద్యక్షులు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరిని లక్ష మెజార్టీతో గెలిపించడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బచ్చన్నపేట, అక్టోబరు 26 ప్రభాతవార్త : మండలంలోని చిన్నరామన్‌చర్ల, బచ్చన్నపేట, పోచన్నపేట గ్రామాల్లో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో చేపట్టే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం నాగేశ్వర్‌రావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున అధికారుల ఆధ్వర్యంలో కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతులు దళారులకు ధాన్యం అమ్ముకుండా నేరుగా కేంద్రాలకు తరలించాలని కోరారు. ఉదయం 9గంటలకు బచ్చన్నపేట, 9.30కు చిన్నరామన్‌చర్ల, 10గంటలకు పోచన్నపేటలో కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీసీలు సత్యనారాయణ, నర్సింహులు, తిరుమల, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## కంపెనీ క్వార్టర్స్‌కౌన్సిలింగ్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా యంవీటీసీ కార్యాలయం నందు కంపెనీ క్వార్టర్స్ ఎలాట్మెంట్ ప్రక్రియ నిర్వహించారు. హౌస్ ఎలాట్మెంట్ కమిటీద్వారా సీ-2 క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఖాళీగా ఉన్న 22 క్వార్టర్స్ కేటాయింపు కోసం 68 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నట్లు,34 మంది ఉద్యోగులు కౌన్సిలింగ్‌కు హాజరుకాగా 22 మంది ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య, ఏరియా అధికారులు డి. వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, పి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నిత్యం అందుబాటులో ఉండే సత్తన్నను గెలిపించాలి



భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్26

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే గండ్ర సత్తన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భూపాలపల్లి పట్టణ ప్రజలను కోరారు. భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీ, రాంనగర్ కాలనీలో జీఎస్సార్ ప్రజా దీవెన యాత్రలో భాగంగా గురువారం 16, 17, 29, 20, 21, 22 వార్డులలో డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయటం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుటకు ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్, ప్రధాన కార్యదర్శి బుర్ర కొంరయ్య, కౌన్సిలర్‌లు దాట్ల శ్రీనివాస్, కుర్మిళ్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, చల్ల రేణుక, నాయకులు బట్టు కర్నాకర్, నగునూరి రజనీకాంత్, పృద్వీ, పుల్ల మహేష్, కావటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్26



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని గడ్డిగానిపల్లి 1వ వార్డుకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లూరి సమ్మయ్య, ఇస్లావత్ దేవన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ ప్రచారం

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్26



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మానిఫెస్టో పత్రాన్ని ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి వివరిస్తూ 5, 23, 25 వార్డులలో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర సాయిరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్, వార్డు కౌన్సిలర్ మేకల రజితమల్లేష్, ఆలయ కమిటీ చైర్మన్ గద్దం కుమార్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎండి ఇర్ఫాని, మాజీ సర్పంచ్ ఆకుల మల్లేష్‌గౌడ్, గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్‌పటేల్, పీపీసీఎస్ డైరెక్టర్ బెద్దల పోశం, యూత్ నాయకులు పెసరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం చేసిన కీర్తిరెడ్డి

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్26

భూపాలపల్లి బీజేపీ నియోజక వర్గ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి గురువారం పట్టణంలోని వలు వాడలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీజేపీ భరోసా యాత్రలో భాగంగా గడపగడపకు తిరుగుతూ కాసీంపల్లి గ్రామంలో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, పట్టన అధ్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి, నాయకులు దొంగల రాజేందర్, వేశాల సత్యవతి, మండల రఘునాథ్‌రెడ్డి, దొంగల కుమార్, నాంపల్లి కుమార్, తుమ్మెటి రాంరెడ్డి, మామిడి పవన్,జోరు కృష్ణ, శివనాత్రి వేణు తదితరులు పాల్గొన్నారు.



## ఓడిపోతామనే భయంతో ఎన్నికలు వాయిదా

### ఏఐటియుసి పోరాట ఫలితంగానే వేజ్‌బోర్డు సాధన

భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్26




సింగరేణి కార్మికుల సంక్షేమంను పట్టించుకోని గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో వాయిదా వేయించటం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. పట్టణంలోని కోమురయ్య భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మొదటి నుండి అన్యాయం చేసిందని, కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి కేవలం పైరవీలకు మాత్రమే పరిమితం అయ్యాయని ఆరోపించారు. ఎక్కడ ఓడి పోతామనే నెపంతో గుర్తింపు సంఘం ఎన్నికలను వాయిదా వేయగా కార్మిక పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న ఏఐటియుసి ఎన్నికలను నిర్వహించాలని కోర్టును సైతం ఆదేశించటం జరిగిందని వెల్లడించారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిఆర్ఎస్‌కు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాతంగి రాంచందర్, ఎం విజేందర్, గంగసరపు శ్రీనివాస్, పోచం తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు కార్యక్రమం

అశ్వాపురం,అక్టోబర్26,ప్రభాతవార్త.



గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు కార్యక్రమాన్ని గురువారం మండల సందర్భంలో పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ హాజరై ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని,పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ నయూమ్,పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాసాల రమేష్,శివారపు డాక్టర్ బాబు,గాదె వెంకటేశ్వర్లు, జూపెల్లి కిరణ్,జక్కుల సందీప్,రాయపూడి అశోక్,మామిడాల శివ,కాలవ విజయ్‌రాజు,కొండ్రు సురేష్,జెన్ని రాజశేఖర్,మురుగన్,కరకాపల్లి దేవిడ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

### -పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

### - మణుగూరు పోలీస్ శాఖ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 26 :



మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడాలన్నారు. పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి అని అన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు లేకచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ బ్లడ్‌డోనేషన్ క్యాంప్‌లో సుమారు 100 మంది రక్తం సేకరించడం జరిగిందన్నారు. తొలుత మణుగూరు సీఐ ఏ.రమాకాంత్, ఎస్సై రాజేష్‌లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం సీఐలు ఏ.రమాకాంత్, శివప్రసాద్, ఎస్సై రాజేష్, డాక్టర్ మధుసుదన్‌రావు, డాక్టర్ శశిధర్, లయన్స్‌క్లబ్ సభ్యులు పిల్లారిశెట్టి హరిబాబు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, ఎన్. ముత్యాలరావు, యం. నాగేశ్వరరావు, గంటా రమేష్, రాధకృష్ణ, గుప్తా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్రలకు ఓటమి తప్పదు

పినపాక, అక్టోబర్ 26, ప్రభాతవార్త

రైతుబంధు నిలిపేయాలనడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ట అని సంక్షేమ పథకాలు ఆపాలనే కాంగ్రెస్ కుట్రలకు ప్రజలే బుద్ది చెబుతారని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు సతీష్ రెడ్డి మండిపడ్డారు. మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ రైతుబంధు పథకాన్ని నిలపేయాలని కాంగ్రెస్ ఈసికి ఫిర్యాదు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు తిరగబడాలని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతు బంధు నిలిపేయాలంటారు, ఉచిత విద్యుత్ అవసరం లేదంటారు, మిషన్ భగీరథ కూడా ఆపేయాలని అనేలా కాంగ్రెస్ తీరు ఉందని మండి పడ్డారు. ఈ సమావేశంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘం చైర్మన్ రవిశేఖర్ వర్మ, వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, నియోజకవర్గ బిసి నాయకులు యగ్గడి శ్రీరామ్, కొండేరు రాము, వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటీసీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలశతీర్ధంతో వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుమంజన సేవ





గార్ల, అక్టోబర్26 ప్రభాతవార్త: వేదపండితుల వేదమంత్రాల, సన్నాయి మేళతాళాల నడుమ స్థానిక పాఖాల యేటి గంగాజలం బిందే తీర్ధంతో గురువారం స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిగా శ్రీవెంకటేశ్వరస్వామికి అభిషేకం (తిరుమంజనసేవ) చేసి పెండ్లీకుమారునిగా వైభవంగా ముస్తాబు చేశారు. తిరుమల తిరుపతి నుండి స్వయానా వేంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపాన కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి శుక్రవారం నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలను పురష్కరించుకొని స్వామివారికి కలశతీర్ధం తీసుకరావడం ఆనవాయితీ వస్తుంది. ఉదయం గం.7లకు దేవాదాయ ధర్మదాయశాఖ జిల్లా కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటి సభ్యులు, మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, అర్చకులతో కలిసి సన్నాయి, మేళతాళాలతో పాఖాలయేటిని చేరుకున్నారు. ఈసందర్భంగా వేదపండితులు వేదమంత్రాలు ఉచ్చారణతో ప్రత్యేక పూజలు నిర్వహించి కలశతీర్ధం గంగాజలాన్ని బిందేతీర్ధంగా తీసుకొని ప్రధాన పురవీధుల గుండా ప్రదర్శించుకుంటు గోవిందనామ సంకీర్తనలతో శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని చేరుకున్నారు. 10గంటలకు ఆలయంలో సన్నాయి, మేళతాళాలు నడుమ వేదపండితులు వేదమంత్రాలతో శ్రీదేవి, భూదేవి గోదాసమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నవన తిరుమంజనం (అభిషేకం) జరిపించారు. పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో వైభవంగా అలంకరించి పెండ్లీకుమారునిగా ముస్తాబు చేశారు. మర్రిగూడెం స్వామివారి ఆలయ కల్యాణమండపంలో 28న శనివారం శ్రీదేవి,భూదేవి,లతో కన్నుల పండువగా నిర్వహించనున్న తిరుకళ్యాణమహోత్సవానికి 27న సాయంత్రం స్థానిక ఆలయం నుండి మేళతాళాలతో ప్రత్యేక రధంపై బయలు దేరనున్నారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, పరుచూరి కుటుంబరావు, పుల్లఖండం శ్రీనివాసగుప్తా, పుల్లఖండం కనకశేఖరం తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచార కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, వోబిలిశెట్టి కృష్ణ, వేదపండితులు, వంశపారంపర్య అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, సత్యనారాయణస్వామి, భక్తులు, తదితరులున్నారు.

# రైతులు పాలిట శుత్రువుగా మారిన కాంగ్రేస్

## గొర్రెలు పంపిణీ వద్దంటున్న కాంగ్రేస్

వైరా రూరల్, అక్టోబర్26,ప్రభాతవార్త: వైరాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రేస్ దిష్టిబొమ్మను గురువారం దగ్దం చేశారు. కాంగ్రేస్ పార్టీ రైతుబందు, దళితబందు, గొర్రెల పంపిణీ కార్యక్రమాలతో పాటు పలు సంక్షేమ పధకాలు నిలిపివేయాలంటూ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ వైరా రింగు రోడ్డు సెంటర్ నందు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్లేకార్డులతో నిరసన తెలిపి దిష్టిబొమ్మ దగ్దం చేశారు. ఈ సందర్భంగా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు మాటానడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులు సంతోషంగా ఉండాలని, వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేయాలని, దళితులు ఆర్ధికంగా ఎదగాలని, యాదవులు ఆర్ధికంగా బలపడాలని, రైతుబందు, దళితబందు, గొర్రెల పంపిణీ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సంక్షేమ పధకాలు ప్రతి సంవత్సరం అమలవుతూ వస్తూనే ఉన్నాయని, ఇప్పుడు ఆ పధకాలను ఆపాలంటూ కాంగ్రేస్ అధికారులు ఫిర్యాదు చేయడం అభివృద్ధిని అడ్డుకోవడం కాదని ప్రశ్నించారు. దళితులు ఆర్ధికంగా బలపడటం కాంగ్రేస్‌కు ఇష్టం లేదని, కాంగ్రేస్ పార్టీ రైతు సంక్షేమాన్ని చూసి తట్టుకోలేకపోతుందని అన్నారు. కాంగ్రేస్ పార్టీ యాదవుల ఎదుగుదలను చూసి చూడలేని పరిస్థితి కాంగ్రేస్ పార్టీ కుటిల బుద్దితో పధకాలు





ఆపాలని అనడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కాంగ్రేస్ తీరుపై ఆగ్రహం తెలుపుతున్నారని అన్నారు. కాంగ్రేస్ పార్టీని నమ్ముకఉంటే రైతుల సంక్షేమం ఆగిపోతుందని, దళితబందువుని రద్దు చేస్తారని, గొర్రెల పంపిణీని రద్దు చేస్తారని, ఉచిత కరెంటు తీసివేస్తారని, కాంగ్రేస్ ప్రభుత్వం వస్తే మళ్లీ ప్రజలకు కష్టాలే వచ్చి ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే కర్ణాటకలో రైతులు కాంగ్రేస్ పార్టీకి ఓటు వేయవద్దని తెలంగాణలో వచ్చి ప్రచారం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ చేతుల్లో ఏమి చేయలేదని ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న విధానమే మళ్లీ కాంగ్రేస్ విధానం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా చూసి రాష్ట్రాన్ని అభివృద్ధి పధంలో తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ అని తెలిపారు. మరోసారి కాంగ్రేస్ నాయకులు రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. కాంగ్రేస్ రైతు వనయతిరేక విధానాలు అవలంభిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత ప్రసాద్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మాదినేని ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, డాక్టర్ భూమాత కృష్ణమూరినత, ఏదునూరు శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి దేవరాజు, ఆదూరి ప్రేమ్‌కుమార్, వల్లెపు రాము, నూకల ప్రసాద్, తన్నీరు నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, మూల దుర్గా, నూకల వాసు, అయినాల కనకరత్నం, నారపోగు నాగరాజు, బండారు వాసు, ఏలూరు నర్సింహారావు, నందిగామ మనోహర్, వేల్పుల నారాయణ, మదుపల్లి కృష్ణ, నల్లగొండ నాని, పూర్ణకంటి రామలక్ష్మణులు, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, వజినేపల్లి చక్రవరినత, వేముల రవి, మంచికంటి అప్పారావు, బత్తుల ఫణి, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, ముఖేస్, యండ్రాతి గోపాలరావు, మాదినేని లక్ష్మణ్, మణిదీప్, గోరంట్ల చందు, విలాసాగరం నరేష్, ముదిగొండ పుల్లయ్య, శివ, వల్లెపు పెద్ద రాము, అనుములు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన భట్టు

కామేపల్లి,అక్టోబర్ 26, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12గిరిజన నియోజకవర్గాల్లో పర్యటించి బీజేపీ పార్టీ తరుపున అభ్యర్ధులందర్నీ గెలిపంచే విధంగా కృషి చేయాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంతి జి కిషన్‌రెడ్డి, బీజేపీ సినియర్ నాయకులు మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్‌ను కోరారు. ఇల్లందు నియోకవర్గంలో భారతీయ జనతా పార్టీ టికెట్ ఆశించిన కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన భట్టు నాగేశ్వరరావు కిషన్‌రెడ్డికి గురువారం ఇల్లందు రాజకీయాలను వివరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.... ఈ విషయమై మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలవత్ సారథ్యంలో గిరిజన నియోకవర్గాలన్నీ తిరిగి కష్టపడి అభ్యర్ధులను గెలిపించుకోవాలని, తద్వారా పార్టీలో సుముచితమైన స్ధానం ఉంటుందని భట్టు నాగేశ్వరరావుకు భరోసా ఇచ్చారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రెడ్యానాయక్‌తోనే తండాల అభివృద్ధి



కురవి, అక్టోబర్26, ప్రభాతవార్త రాష్ట్రంలో సిఎం కేసిఆర్, డోర్నకల్‌లో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే తండాల అభివృద్ధి సాద్యమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. గురువారం కురవి మండలంలోని పలు తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో తండాలకు వెళ్లాలంటే గుంతల రోడ్లతో తీవ్ర ఇబ్బందులు పడేవారని, ముఖ్యంగా వ్యవసాయం చేసే రైతులు పంటలకు మందులు, సామాగ్రిని తెచ్చుకోవాలంటే గోసపడేవారని ఇప్పుడు అలా లేదని రెడ్యానాయక్ సహకారంతో ప్రతి తండాకు రోడ్డు వేయించారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే వెంట నడిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిపరుచుకోవాలని కోరారు. ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, రైతుసమితి కన్వీనర్ ముండ్ల రమేష్, రాష్ట్ర యూత్ నాయకులు గుగులోతు రవినాయక్, తండావాసులు ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



మరిపెడ, అక్టోబర్26, ప్రభాతవార్త మండలంలోని పూసలతండా గ్రామంలో గురువారం మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 3వేల లీటర్ల బెల్లం పానకం, 300కేజిల నల్లబెల్లం, 50కేజిల పటిక, 70లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్సైలు పవన్‌కుమార్, జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులపై కాంగ్రెస్ పార్టీది సవితి ప్రేమ

కారేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : రైతుల ప్రయోజనాలే ప్రభుత్వం లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలంగాన రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే టీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యపడుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కారేపల్లి పార్టీ ఎన్నికల కార్యాలయంలో మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే ప్రసక్తేలేదని, 60ఏళ్ళ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలకి జరిగింది శూన్యమన్నారు. తెలంగాణ మేనిఫెస్టోను తెలంగాణ ప్రజలు స్వాగతం పలకడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్‌ని ముచ్చటగా 3సారి సీఎం, వైరా నియోకవర్గ అభ్యర్ది బానోత్ మధన్‌లాల్ ఎమ్మెల్యే అవ్వడం ఖాయమన్నారు. ప్రజా ఉద్యమాల్లో మమేకమై ప్రజా ఇబ్బందులను తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ వైపు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెలుతున్నారన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తూ కారేపల్లి బస్‌స్టాండ్ సెంటర్‌లో దిష్టిబొమ్మను దగ్దం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, కారేపల్లి సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు డొంకెన రవీందర్, జువ్వాజి శ్రీనివాసరావు, దరవత్ బద్దులాల్, అదేర్ల రాములు, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సర్పంచ్, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, వివిషధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు నిలిపివేయాలనడం రైతులపై కుట్రే

నెల్లికుదురు, అక్టోబర్ 26, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహార ఇంచార్జీ మాణిక్‌రావు ఠాక్రే రైతులకు రైతు బంధు ఇవ్వోద్దని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ పార్టీ రైతులపై చేస్తున్న కుట్రలో బాగమేనని రైతు బంధు జిల్లా కోఆర్డీనేటర్ భూక్య బాలాజీ నాయక్,మండల రైతు బంధు కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ రైతులకు చేస్తున్న మోసంపై తీవ్రంగా విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం యేటా యాసంగి,వానాకాలం రెండు విడుతలుగా ఎకరాకి రూ.10వేల చొప్పున రైతుల ఖాతాల్లో వేస్తున్న విషయం తెల్సిందే అన్నారు.కానీ ప్రస్తుతం రైతులకు వానాకాలం పూరై యాసంగి పంటలకు పెట్టుబడిగా రైతు భందు వేయాల్సిన సమయంలో రైతు భందు వేయోద్దని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు.రైతులను మోసం చేయడానికే కాంగ్రెస్ కుట్ర పన్నుతుందన్నారు.గతంలో పిసిసి అధ్యక్షులు రైతులకు 3గంటల విద్యుత్ చాలని,నేడు రైతులకు రైతు భందు ఇవ్వోద్దని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను రైతులు గమనించాలన్నారు. రాబోవు ఎన్నికల్లో రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రైతులే గుణపాఠం చెప్పె రోజు దగ్గర్లో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్‌యాదవ్,స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరెడ్డి,అభివృద్ధి కమిటీ చైర్మెన్ బిక్కునాయక్,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బీముడు,ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు, సర్పంచ్‌లు నారాయణరెడ్డి, నరేష్, మండల పార్టీ ఉపాద్యక్షులు పులి రామచంద్రు,ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,మీడియా మండల ఇంచార్జి ఎడ్ల మహేష్,గుగులోతు శ్రీనివాస్, వీరన్న, మట్ట సురేష్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యార్థులకు అల్పాహార భోజనం ప్రారంభం

ఇనుగుర్తి,అక్టోబర్ 26, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి అల్పాహార భోజన పథకాన్ని గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎచ్ఎం రూపారాణి ప్రారంభించారు.కాగ అల్పాహార భోజనంలో బాగంగా విద్యార్థులకు ఉక్మా,చెట్నీ అందించారు. పిఈటి కొమ్ము రాజేందర్,ఉపాద్యాయులు యాకయ్య, యాదగిరి, కుమారస్వామి, దేవేందర్, శిరీష,కిషన్,నారాయణతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ కమిటీ నియామకం

నెల్లికుదురు, అక్టోబర్ 26,ప్రభాతవార్త



మండలంలో బ్లాక్ కాంగ్రెస్ నియామకాలను పూర్తిస్థాయిలో నియామకం చేసినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి తెలిపారు.గురువారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంబందిత బ్లాక్ కమిటీ వివరాలను వెల్లడించారు.ఆయన వెల్లడించిన కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి...బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వలబోజు వెంకటేశ్వర్లు,బానోతు బానుచందర్,గంజి గోవర్ధన్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నీరుటి లక్ష్మినారాయణ (రజాల్‌పేట),జక్కిరెడ్డి రామచంద్రారెడ్డి,వరిపెల్లి పూర్ణచందర్,తుప్పతూరి సతీష్,దేశగాని వెంకన్న, కత్తుల యాకాంతం,నలమాస తోతాద్రీ,బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా దొనికెన బిక్షపతి,బ్లాక్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శిగా గుగులోతు శ్రీను,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారిగా ఆవుల బిక్షంలను నియామకం చేస్తూ,నియామక పత్రాలను అందచేసినట్లు తెలిపారు.అదే విదంగా మండలంలోని మేచరాజుపెల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులుగా వెలిశాల దేవేందర్‌రావుతోపాటు కమిటీని ఎన్నిక చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,జిల్లా కాంపెన్ కమిటీ కోఆర్డీనేటర్ బైరు అశోక్‌గౌడ్,రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్,మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు సలుగు పూర్ణచందర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కేసిఅర్ మెనిపెస్టోను గడుపడుపకు తీసుకెళ్ళాలి

నర్సింహులపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసిఅర్ ప్రవేశపెట్టి బిఅర్ఎస్ పార్టీ మెనిపెస్టోను పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు సైనికుల్లా గడుపడుపకు తీసుకెళ్ళాలని జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు డిఎస్ రవిచంద్ర అన్నారు.గురువారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...బిఅర్ఎస్ మెనిపెస్టోలో ఉన్న పథకాల్లో సన్నబియ్యం,రూ.450కే వంటగ్యాస్,రైతు బీమా, రైతులకు పంటపెట్టుబడి,కళ్యాణలక్ష్మి,షాదీ ముభారక్ వంటివి అనేకం ఉన్నాయన్నారు.వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ప్రతి ఒక్కరు కృషిచేసి మూడోసారి ముఖ్యమంత్రి కేసిఅర్‌ను,డోర్నకల్ ఎమ్మెల్యేగా రెడ్యానాయక్‌ను గెలిపించుకోవాలని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,పార్టీ జిల్లా నాయకులు యాదగిరిరెడ్డి, వైస్ ఎంపిపి దేవేందర్‌నాయక్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు రవినాయక్, అర్ఎస్ఎస్ మండల కన్వీనర్ మదుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు రజితారెడ్డి, వెంకటేశ్వర్లు,హోలీ నాయక్,నర్సయ్య,నాయకులు రామన్న, నరసింవహారెడ్డి,వంశీ,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు అండగా సీఎం కేసీఆర్

తొర్రూరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త



ముదిరాజ్ సామాజిక వర్గానికి సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని శాసన మండలి డిప్యూటీ చైర్మన్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ అన్నారు.తొర్రూరుతో పాటు పలు ప్రాంతాల ముదిరాజ్ నాయకులు బండా ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ముదిరాజులను ప్రగతి పథంలో తీసుకెళ్తున్న బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘ నాయకులు మ ంత్రి కేటీఆర్‌కు తెలిపారు.119 నియోజకవర్గాల్లో ముదిరాజుల మద్ధతు బీఆర్ఎస్ కు ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం బండా ప్రకాష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు రూ.354 కోట్లతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసిందని, రూ.45 కోట్లతో 54 కోట్ల రొయ్య పిల్లలు పంపిణీ చేసిందన్నారు. చేప పిల్లల పంపిణీ దా ్వరా 4 లక్షలకు పైగా ముదిరాజులు, మత్స్యకారులకు లబ్ధి చేకూరిందన్నారు.రూ.7.60 కోట్లతో 784 అధునాతన ఫిష్ మార్కెట్లు ఏర్పాటయ్యాయని,ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకుంటున్నదన్నారు. కోకాపేటలో 5 ఎకరాల విస్తీర్ణంలో 5 కోట్లతో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించారని,18 ఏండ్లు నిండిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు మత్స్యకార సభ్యత్వం,ఏటా ఉచితంగా చేప పిల్లలు,రొయ్యల పంపిణీ చేస్తుందన్నారు.ఇప్పటికే ఇందుకోసం రూ.500 కోట్లు ఖర్చు చేసిందన్నారు.ప్రమాద బీమా రూ.6 లక్షలకు పెంచిందని,3 నెలల్లోనే దాదాపు వెయ్యి కోట్లతో నూతన ముదిరాజ్ మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసిందన్నారు.మహిళా మత్స్యకారులకు రివాల్వింగ్ ఫండ్ కింద రూ.7.5 కోట్లు ఇచ్చిందని,కేవలం కేసీఆర్ పాలనతోనే ఇదంతా సాధ్యమైందనడంలో సందేహం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్,జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్,మత్స్యపారిశ్రామిక జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్,జిల్లా కార్యదర్శి పిట్టల ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా పూర్ణచందర్

నెల్లికుదురు, అక్టోబర్ 26, ప్రభాతవార్త



మహాబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన వరిపెల్లి పూర్ణచందర్‌ను ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంబందిత నియామక పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా నూతనంగా బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైన పూర్ణచందర్ మాట్లాడుతూ....తాము పార్టీ కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ తనకు ఈ అవకాశం ఇవ్వడం సంతృప్తినిచ్చిందన్నారు.తనను బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా నియామకంచేయడంతో తనపై బాద్యత మరింత పెరిగిందన్నారు.రాబోవు ఎన్నికల్లో తన శక్తివంచన లేకుండా పార్టీ గెలుపుకోసం కృషిచేస్తామన్నారు. నియామకానికి సహాకరించిన మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్,డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్‌తోపాటు పార్టీ నాయకులు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి : డిఎస్పీ వెంకటేశ్వరబాబు

నర్సింహులపేట,అక్టోబర్ 26, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని తూచ తప్పక పాటించాలని తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వరబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల నిభందనల్లో బాగంగా స్థానిక పోలీసులు,పార మిలిటరీ బలగాలతో కావాతు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.... ఎన్నికల నిబంధనల్లో బాగంగా ఏలాంటి ఘర్షనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహాకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ,ఎస్సై గుండ్రాతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంఈఓ



**గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారాన్ని (బ్రేక్‌ఫాస్ట్) అందించే కొత్త కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్న క్రమంలో మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలో గురువారం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్, నోడల్ హెచ్ఎం వీర భిక్షపతిలు పరిశీలించారు. దసరా సెలవుల తర్వాత గురువారం పాఠశాలలు పునఃప్రారంభం కాగా మొదటిసారిగా అయోధ్యాపురం పాఠశాలలో ఆరోజు విద్యార్థు లకు అల్పాహారంగా ఉప్మా చేసి అందించారు. నోడల్ హెచ్ఎం పర్యవేక్షణలో అల్పాహారాన్ని తయారు చేసి అందించే కార్యక్రమం చేపట్టగా ఇదే సమయంలో ఆ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ చంద్రశేఖర్ విద్యార్థులతో పాటు అల్పాహారం తీసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు అల్పాహారం అందించాలని, ఇందుకొరకు ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రూ.10.50ల చొప్పున కేటాయిస్తున్నదని అన్నారు. పోషకాహారలోప నివారణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవికుమార్‌తో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయసిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారంతో మోసం చేస్తే ప్రజలే బుది చెప్తారు



**కొత్తగూడ అక్టోబర్ 26 ప్రభాతవార్త**
లంబాడీల ఆత్మీయ సమ్మేళనం అంటూ బీఆర్ఎస్ పార్టీ మీటింగ్‌కు లంబాడీలను తరలించడం ప్రజలను మోసం చేయడమేనని, ఇలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెపుతారని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకులు బానోత్ రూప్‌సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగజ్యోతి సర్పంచ్‌గా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసింది ఏమిలేదని, జెడ్పీ చైర్మన్ అయి ములుగు జిల్లాకు ఎంచేసిందని అన్నారు. ఎమ్మెల్యే సీతక్క చేసిన పోరుబాటలో ప్రజల అనేక సమస్యలు తీర్చారని అది తెలుసుకొని నోరు అదుపులోపెట్టుకొని మాట్లాడాలని అన్నారు. సీతక్క అసెంబ్లీలో గళ మెత్తడంతో ములుగు జిల్లా ప్రజలకు పోడు భూములకు పట్టాలొచ్చాయని, సాగు నీటికోసం పాఖాల లిఫ్టిరిగేషన్ కొరకు అనేక సార్లు ప్రభుత్వానికి నివేదిక పంపించింది తెలుసు కోవాలని అన్నారు. బిఆర్ఎస్ చెప్పిన మాటలు ఇక్కడి ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్మక్ర్రమంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జిల్లా నాయకులు రూప్‌సింగ్, లావణ్యవెంకన్న, భూపతి నారాయణ, దేశ్య, బొళ్ళ రమేష్, బోడ ఈర్యా, ఉల్లెంగుల రమేష్, భూర్క లక్ష్మయ్య, వల్లపు రంజిత్, దారవత్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా



**గంగారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని మడగూడెం గ్రామంలో పార్టీలో చేరికల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆకర్షితులవుతూ బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామం నుండి వంద మంది బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్యతో పాటు పలువురు జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## సిఎం సభకు తరలింపుకు ఏర్పాట్లు పూర్తి

**గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
మానుకోటలో నిర్వహిస్తున్న సిఎం కెసిఆర్ బహిరంగసభకు మండలం నుండి జనాన్ని తరలించే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మండల ఇంచార్జి బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ముందుగా అనుకున్న విధంగా మండలం నుండి పది వేల మందిని సభకు తరలించేందుకు అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి జనాన్ని తరలించేందుకు 125 బస్సులు, మరి కొన్ని ఇతర వాహనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ సభకు తరలివెళ్లేందుకు అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా ఉన్నారని భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, అధికార ప్రతినిధి నర్సింహనాయక్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులతో కలిసి సిఎం సభకు తరలింపు ఏర్పాట్లను గురువారం ఆయన పర్యవేక్షించారు.

## ఉపసర్పంచ్ తల్లికి పరామర్శ

**కొత్తగూడ అక్టోబర్ 26 ప్రభాతవార్త**
గుండె జబ్బుతో భాధపడుతున్న కొత్తగూడ ఉపసర్పంచ్ ఈసం నరేష్ తల్లిని జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి పరామర్శించారు. హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆమె ఇంటికి తిరిగొచ్చిన విషయం తెలుసుకున్న నాగజ్యోతి వారి ఇంటికి వెళ్లి మాట్లాడారు. కాగా చికిత్స కొరకు సిఎం సహాయ నిధి నుండి రూ.2 లక్షలకు నాగజ్యోతి ఎల్‌ఓసి మంజూరు చేయించిందని ఈ సందర్భంగా నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మణబోయిన వేణు, నాగజ్యోతి భర్త జగదీశ్, జిమ్మిడి శ్రీనివాస్ ఉన్నారు.

## నేడు బిజెపిలోకి మాజీ జెడ్పీటీసి ?

**గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
మండలానికి చెందిన మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డి నేడు బిజెపి కండువా కప్పుకోనున్నట్లు తెలిసింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆయన గత కొంతకాలంగా ఆ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. పార్టీ మండల అధ్యక్ష పదవిలో కూడా కొనసాగిన ధర్మారెడ్డి ఆ తర్వాత ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో పొడసూపిన విభేధాల నేపథ్యంలోనే ఆయనతో విభేధించి పార్టీకి దూరంగా ఉంటున్నట్లు తెలిసింది. కాగా ఇదే కోవలో బిఆర్ఎస్ పార్టీని వీడేందుకు సిద్ధమైనట్లుగా చెప్పుకుంటున్న మరి కొందరు నాయకులతో కలిసి ధర్మారెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నట్లు కొద్ది రోజులుగా ప్రచారం జరిగింది. ఆ తర్వాత పరిణామాల క్రమంలో తాజాగా ఆయన బిజెపి తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరగగా దానిని నిజం చేస్తూ ఈనెల 27న ఆయన బిజెపిలో చేరుతున్నట్లు తెలిసింది. ఈమేరకు గురువారం గూడూరులో తన అనుచరగణంతో సమావేశమైన ధర్మారెడ్డి బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలోకి చేరే అంశంపై సుధీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీలో తనకు ఎదురైన చేదు అనుభావలను కూడా వారితో పంచుకొని తన అభిప్రాయాన్ని స్పష్టం చేసినట్లు తెలిసింది. కొంతమంది ఆయన అనుచరగణం కూడా ఆయన వెంట బిజెపిలోకి చేరేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డితో పాటు మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు లింగాల సుధీర్‌రెడ్డి ఈనెల 27న సూర్యాపేటలో జరగనున్న బిజెపి బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా సమక్షంలో బిజెపిలో చేరుతున్నట్లు మండలానికి చెందిన బిజెపి జిల్లా నాయకుడొకరు తెలిపారు. ఈనెల 29న గూడూరులో జరిగే బిజెపి బహిరంగసభలో కూడా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు పలువురు తమ పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు.

# గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## రక్తదానం చేసిన వారిని అభినందించిన సిఐ



**గంగారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో గంగారం మండలం నుండి పాల్గొని రక్తదానం చేసిన యువకులను గూడూరు సిఐ ఫణిధర్, ఎస్ఐ దిలీప్‌లు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి జారీ చేసిన సర్టిఫికెట్లను వారు యువకులకు అందజేసారు. రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడడం గొప్ప విషయమని, గంగారం పోలీస్‌స్టేషన్ నుండి ఇచ్చిన పిలుపుకు స్పందించి మండలానికి చెందిన యువకులు రక్తదాన శిబిరానికి వెళ్లి రక్తదానం చేయడం అభినందనీయమని ప్రశంసించారు.

## బిఆర్ఎస్ గెలుపుకు యువత కృషి చేయాలి



**కేసముద్రం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు యువత ముందు నిలిచి కృషి చేయాలని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు తౌనుపునూరి సాయికృష్ణ కోరారు. కేసముద్రంలో గురవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానుకోట ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్‌ను మూడవసారి గెలిపించుకోవాలని అన్నారు. సిఎం కెసిఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి, సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేసి దేశ స్థాయిలోనే గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. మానుకోటలో ఈనెల 27న జరగనున్న సిఎం కెసిఆర్ బహిరంగసభకు పెద్దెత్తున తరలివెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి శరత్‌యాదవ్, టిఆర్ఎస్‌వి నాయకులు గొల్లపల్లి వీరస్వామి, శతకోటి నరేస్, ఇమ్రాన్, పాష, రాహుల్ పాల్గొన్నారు.

## బిజెపిలో పలువురి చేరిక

**గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు బిజెపిలో చేరినట్లు బిజెపి గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు గుగులోతు రాంబాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్‌లు తెలిపారు. ఈమేరకు గురువారం ఆ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపిలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మొత్తం 30 కుటుంబాలు తమ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొప్పిడి శేఖర్‌రెడ్డి, అశోక్, ప్రసన్నకుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది

**-జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్‌జి పాటిల్**

మహబూబాబాద్, అక్టోబర్26, (ప్రభాతవార్త)

మీరు చేసే రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్ అన్నారు. ఈ నెల 21 నుండి 31వరకు నిర్వ హించే పోలీస్ అమరవీరుల వారోత్స వాలలో భాగంగా గురువారం టౌన్ పోలీస్‌స్టే షన్‌లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అను సంధా నంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎస్పి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రాణత్యాగం చేసిన అమర వీరు లందరికి ఇలాంటి కార్యక్రమాల ద్వారా నివాళులు అర్పించా లని అన్నారు. నాతో పాటుగా పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం సంతోషకరంగా ఉంద న్నారు. మనం చేసే రక్తదానం ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణా లను రక్షించడానికి ఉపయోగ పడుతుం దన్నారు. కుల,మత బేధం లేకుండా గ్రూపులు మాత్రమే కలిగి ఉన్న ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేం కాబట్టి రక్తానికి ఉన్న విలువ అటువంటిదని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి రక్త ప్రదాతలుగా నిలవాలని అన్నారు. 180మందికి పైగా రక్తదానం చేసినట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ ఎస్పి చెన్నయ్య, డిఎస్పి సత్య నారాయణ, సిఐ, ఎస్సైలు, సబ్‌డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్, అక్టోబర్26, (ప్రభాతవార్త)

త్వరలో జరుగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ అధికారి కార్యా లయంలో చేపట్టే నామినేషన్ ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధి కారులు పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నామినేషన్ దాఖలు ప్రక్రియ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు విధివిధానాలపై రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్



అధికారులు, జిల్లా నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేసన్ దాఖలు ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయాలన్నారు. నామినేషన్ దాఖలు సమయంలో అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్‌లో ఎలాంటి బ్లాంక్ లేకుండా చూసుకో వాలన్నారు. చెక్‌లిస్ట్ ప్రకారం నామి నేషన్ ఫారం అభ్యర్థులు సమర్పించేలా చూడాల న్నారు. నామినేషన్ల స్క్రూటిని రిటర్నింగ్ అధికారి మాత్రమే చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు అలివేలు, నర్సింహారావు, ఎలక్షన్ నోడల్ అధికారులు, సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బందికి అవగాహన సదస్సు

మొదటి పేజీ తరువాయి :

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనగోలు కేంద్రాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బోయే వానాకాలం 2023-24 సంవత్సరం ధాన్యం కొను గోలు కేంద్రాల నిర్వ హణ సిబ్బందికి శిక్షణ, అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి హాజ రయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ధాన్యం కొనగోలు కేంద్రా లను నిర్వ హించాలని, కేంద్రా లలో ఈ సంవత్సరం ఐరిష్ విధానం ద్వారా నేరుగా రైతు నుంచి విక్ర యిం చడం జరుగు తుంద న్నారు. అందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకో వాలని సంబంధిత అధికారులను ఆయన ఆదే శించారు. కొనుగోలు చేసిన



ధాన్యాన్ని తర లించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా సదుపాయం ఏర్పాటు చేసి నాలుగు సెక్టార్ల ద్వారా రవాణా చేయాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు ధాన్యాన్ని తనిఖీచేసి నిబంధనల ప్రకారం టోకెన్లు పంపిణీ చేయాలని అన్నారు. తద్వారా ఏ గ్రేడ్ రకానికి రూ.2203, సాధారణ రకానికి రూ.2183లభిస్తుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు వెంటనే ఓపి ఎంఎస్‌లో నమోదు చేయాల న్నారు. నాణ్యమైన గన్నీ సంచులను పంపిణీ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌళిక సదు పాయాలు కల్పించి విధులు కేటాయించిన అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీవో రాజేందర్‌రెడ్డి, డీఎస్‌వో రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీఎం సివిల్‌సప్లయ్ ప్రసాద్, రైస్‌మిల్లర్లు, ఏఈవోలు, సీఈలు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

**- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంటింటి ప్రచారంలో చీఫ్‌విప్ దాస్యం**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోణ 49, 50వ డివిజన్లలోని జులైవాడ జంక్షన్, జులైవాడ, పోస్టల్ కాలనీ, నాగేంద్రనగర్‌లలో బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లా డుతూ ఈ చారిత్రాత్మక నగరం హనుమకొండ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి పనులు కూడా చేపట్టామన్నారు. ఐదు వేల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేశానని, ఆపద కాలంలో ప్రజలకు అండగా ఉంటూ వాళ్ల కష్ట సుఖాలలో



పాలుపంచుకుంటున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తయారు చేసిన మేనిఫెస్టో (కేసిఆర్ భరోసా)ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. గతంలో కూడా మేనిఫెస్టోలో ఉన్నటువంటి పథకాలే కాకుండా మేనిఫెస్టోలో లేనటువంటి పథకాలు కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ లాంటి బృహత్తర పథకాలను ప్రవేశపెట్టి వాటిని సంపూర్ణంగా అందించిన టువంటి ఘనత కేసిఆర్‌కే దక్కుతు దన్నారు. అనేక పథకాలను ప్రవేశపెట్టి దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మాడల్‌గా నిలిపిందన్నారు. ఈకార్య క్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్లు నెక్కొండ కవిత కిషన్, ఎనుగుల మానస రాంప్రసాద్, డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు విద్యార్థి విభాగం నాయకులు, యూత్ విభాగం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీరు మార్చుకోవాలి

**-ఎమ్మెల్యే రెడ్యానాయక్**


మరిపెడ, అక్టోబర్26, (ప్రభాతవార్త)



కాంగ్రెస్‌పార్టీ తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో ప్రజలచేత తగిన గుణపాఠం తప్పదని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హెచ్చరించారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చే రైతుబంధు ఆపాలని కేంద్ర ఎన్నికల కమీషన్‌ను కాంగ్రెస్ లీడర్లు కలువడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ లీడర్లు రైతులకు రైతుబంధు ఆపాలని కేంద్ర ఎన్నికల కమీషన్‌ను కలిశారని వారికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 65లక్షల మంది రైతులకు పంటపెట్టుబడి, 24గంటల కరెంట్, రైతుభీమా ఇస్తూ రైతులను దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచే విధంగా కృషిచేస్తుందని అన్నారు. ఎలక్షన్ కమీషన్ పాత సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలిపినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో తేజావత్ రవీందర్‌నాయక్, కృష్ణ, దుస్సా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలు రికార్డుచేయాలి

మహబూబాబాద్, అక్టోబర్26, (ప్రభాతవార్త)



త్వరలో జరుగబోయే ఎన్నికలకు ప్రచార ఖర్చుల వివరాలను పక్కాగా రికార్డు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సహాయ ఎన్నికల అధికారి డేవిడ్‌తో కలిసి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎలక్షన్ సందర్భంగా ఎన్నికల కోడ్ నియమాలను పాటిస్తూ ప్రచారాల యొక్క అనుమతులపై రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, ఇంటింటి ప్రచారాలు, బైక్‌ర్యాలీల ఖర్చుల వివరాలను ఫీల్డ్‌లెవల్ అధికారులతో, విజిలెన్స్ నోడల్ అధికారులతో పక్కాగా రికార్డు చేయించాలని, పోలీస్ అధికారులు తద్వారా అనుమతులు ఏమైనా ఉంటే వాటిపై అదేవిధంగా సువిధ ద్వారా ఇచ్చే అనుమతుల యొక్క షెడ్యూల్ వివరాలు నోడల్ అధికారులు సిబ్బందితో ఆధారాలతో ప్రతిరోజు రికార్డు చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఎంసిసి నోడల్ అధికారి నర్మద, వ్యయ పరిశీలన నోడల్ అధికారి ఖుర్షీద్, సహాయ వ్యయ పరిశీలన అధికారులు రాజశేఖర్‌రెడ్డి, నియోజకవర్గాల నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ పాల్గొన్నారు.

# ముళ్ల చెట్ల తొలగింపు పనులు చేపించిన మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, అక్టోబర్ 26. (ప్రభాతవార్త)

వాహనదారుకు ఇబ్బంది కలకుగండా రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్ల పొదలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొలగింప చేశారు. రాయపర్తి మండలం కొండూరు గ్రామం నుండి పెరికేడ్‌వరకు గల రహదారికి ఇరువైపుల ఉన్న చెట్ల పొదలు ఉండటం వల్ల వాహన దారులకు ఇబ్బంది కలుగుతుంది. వాహనదారుల విజ్ఞప్తి మేరకు తన స్వంత ఖర్చులతో స్థానిక పార్టీ నాయకుల ద్వారా పనులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుదాకర్, యూత్ నాయకులు చందు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

